RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 244 ఆదివారం, జనవరి 18 2026, పేజీలు - 8 వెల : 3/-




## తెలంగాణలో బాసర తరహాలో మరో

# ట్రిపుల్ ఐటీ

- భూమి పూజ చేసిన సీఎం
- చదువే పేదోడి ఆస్తి
-అక్షర ఆయుధంతోనే సమస్యలు పరిష్కారం
- సీఎం రేవంత్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



**మహబూబ్‌నగర్ జిల్లా :** విద్యా ముఖచిత్రాన్ని మార్చే దిశగా ఒక కీలక అడుగు పడింది. జడ్చర్ల మండలంలోని చిట్టెబోయినపల్లి గ్రామ శివారులో ప్రతిష్టాత్మక ట్రిపుల్ ఐటీ క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. సుమారు 600 కోట్ల రూపాయల భారీ అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ క్యాంపస్.. ఉమ్మడి పాలమూరు జిల్లా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకురానుంది.రాష్ట్రంలో రెండో ట్రిపుల్ ఐటీతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిర్మిస్తున్న అతిపెద్ద విద్యా సంస్థలలో ఇది ఒకటి. నిర్మల్ జిల్లాలోని బాసర తర్వాత రాష్ట్రంలో ఏర్పాటవుతున్న రెండో ట్రిపుల్ ఐటీ ఇదే కావడం విశేషం. వెనుకబడిన పాలమూరు జిల్లాలో ఈ సంస్థను ఏర్పాటు చేయడం వల్ల స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఇంజనీరింగ్ , సాంకేతిక రంగాలలో నూతన ఆవిష్కరణలకు కేంద్రంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందనుంది.జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయితో పాటు స్థానిక ఎమ్మెల్యేలు ఘనస్వాగతం పలికారు. వేద మంత్రోచ్చారణల మధ్య ముఖ్యమంత్రి భూమి పూజ నిర్వహించి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పైలాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని వారి సందేహాలను తీర్చారు. విద్యార్థులు కష్టపడి చదివి రాష్ట్రాన్ని టెక్నాలజీ రంగంలో ముందుంచాలని ఆయన పిలుపుని చ్చారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యా ప్రమాణాలను పెంచడం, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనరసింహ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, మెగా రెడ్డి మరియు ఇతర ప్రజా ప్రతినిధులు ఈ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో భాగస్వాములయ్యారు. ఈ క్యాంపస్ నిర్మాణం నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి.. త్వరలోనే తరగతులను ప్రారం భించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ల

# జాబితా ప్రకటన



**హైదరాబాద్ :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగడానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపాలిటీల చైర్‌పర్సన్ల పదవులకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం శనివారం అధికారికంగా ఖరారు చేసింది. మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ శ్రీదేవి ఈ మేరకు వివరాలను వెల్లడించారు. సామాజిక సమీకరణాలు, జనాభా ప్రాతిపదికన ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లను ముందుగా నిర్ణయించి.. అనంతరం లాటరీ పద్ధతిలో మహిళలకు.. బీసీలకు స్థానాలను కేటాయించారు.మహిళలకు సగం పీఠాలు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ 50 శాతం పదవులను వారికే కేటాయించారు. మొత్తం 10 కార్పొరేషన్లలో 5 మేయర్ పీఠాలను మహిళలు అధిరోహించనున్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) మేయర్ పదవిని జనరల్ మహిళకు కేటాయించడం విశేషం.కార్పొరేషన్ల వారీగా మేయర్ రిజర్వేషన్లు.ప్రభుత్వం విడుదల చేసిన జాబితా ప్రకారం పది కార్పొరేషన్ల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.గ్రేటర్ హైదరాబాద్ (జీహెచ్ఎంసీ): మహిళా జనరల్ ఖమ్మం: మహిళా జనరల్నల్గొండ: మహిళా జనరల్ నిజామాబాద్: మహిళా జనరల్మహబూబ్‌నగర్: బీసీ మహిళ కొత్తగూడెం: ఎస్టీ జనరల్ రామగుండం: ఎస్సీ జనరల్ మంచిర్యాల: బీసీ జనరల్ కరీంనగర్: బీసీ జనరల్ గ్రేటర్ వరంగల్: జనరల్ (అన్‌రిజర్వుడ్) మున్సిపాలిటీల కేటాయింపులు.రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీలలో చైర్మన్ పదవులకు కూడా స్పష్టత వచ్చింది. వీటిలో 5 స్థానాలను ఎస్టీలకు, 17 స్థానాలను ఎస్సీలకు కేటాయించారు. వెనుకబడిన తరగతులకు (బీసీ) మొత్తం 38 పీఠాలు దక్కగా అందులో.. 19 స్థానాలను బీసీ మహిళలకు కేటాయించారు. మిగిలిన స్థానాలను జనరల్ కేటగిరీ కింద ఉంచారు. ఎన్నికల సంఘం ఇప్పటికే ఓటర్ల తుది జాబితాను సిద్ధం చేసింది. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల్లో మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు ఉండగా.. అందులో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్ అత్యధిక ఓటర్లతో మొదటి స్థానంలో ఉండగా.. కొత్తగూడెం తక్కువ ఓటర్లను కలిగి ఉంది. గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లకు త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. రిజర్వేషన్లు ఖరారు కావడంతో రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టాయి.

## బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం రావాల్సిన

# సమయం వచ్చింది



**బంగాల్ :** బంగాల్ ప్రజలు నిజమైన మార్పును కోరుకుంటున్నారని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాల్సిన సమయం వచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. టీఎంసీ అవినీతి, హింసతో నిండిన పార్టీ అని మండిపడ్డారు. బిహార్‌లో ఎన్ డీఏ విజయం సాధించిందని, ఇప్పుడు బంగాల్ సమయం వచ్చిందని స్పష్టం చేశారు. శనివారం బంగాల్‌లోని మాల్దాలో పర్యటించిన ప్రధాని మోదీ హావ్ డా- అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య తిరిగే వందే భారత్ తొలి స్లీపర్ రైలును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పబ్లిక్ మీటింగ్ ఆయన మాట్లాడారు. శనివారం నుంచి వందేభారత్ స్లీపర్ క్లాస్ రైళ్లు బంగాల్‌లోని హౌరా నుంచి అసోంలోని గువహతి మధ్య రాకపోకలు సాగిస్తాయని ప్రధాని మోదీ వెల్లడించారు. కాళీ మాతకు నెలవైన పుణ్యభూమిని కామాఖ్య మాత పూజలు అందుకునే పుడమితో ఈ రైలు అనుసంధానిస్తుందని చెప్పారు. ఈ మార్గంలో 'వందేభారత్'లో ప్రయాణంతో మర్చిపోలేని, సౌకర్యవంతమైన, అద్భుత అనుభవాన్ని ప్రయాణికులు పొందుతారని తెలిపారు."ప్రస్తుతం భారతీయ రైల్వే ఆధునికీకరణ దశలో ఉంది. దేశ రవాణా సౌకర్యాలను ఆధునీకరించడంతో పాటు స్వయం సమృద్ధిపై మేం ఫోకస్ పెట్టాం. వందేభారత్‌లు మేడిన్ ఇండియా రైళ్లు. ఇప్పుడు ఐరోపా, అమెరికా కంటే ఎక్కువ రైల్వే బోగీలను భారత్ తయారు చేస్తోంది. ఈ మార్పు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలుస్తోంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. నాడు విదేశీ రైళ్ల వీడియోలు చూసేవాళ్లంఒకప్పుడు విదేశీ రైళ్ల ఫొటోలు, వీడియోలను చూసి, ఇలాంటివి మనదేశంలో ఎప్పటికొస్తాయో అని భారతీయులు అనుకునేవారని ప్రధాని మోదీ తెలిపారు. ఇప్పుడు అవే తరహా రైళ్లలో భారతీయులు నిత్యం ప్రయాణిస్తున్నారని ఆయన చెప్పారు. విదేశీయులు భారతీయ అధునాతన రైళ్ల వీడియోలు తీసి, ఇక్కడ విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయనే విషయాన్ని ప్రపంచానికి చెబుతున్నారని మోదీ పేర్కొన్నారు.'మమతా బెనర్జీ సర్కారు బంగాల్ ప్రజలను కేంద్ర ప్రభుత్వ పథకం ఆయుష్మాన్ భారత్ నుంచి లబ్ధి పొందకుండా అడ్డుకుంటోంది. ఆ పథకంతో దేశంలోని అల్ప ఆదాయ వర్గాల ప్రజలంతా ఉచితంగా ఆరోగ్య బీమా కవరేజీని పొందొచ్చు. మనసులేని, కర్కశమైన మమతా బెనర్జీ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోపిడీ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ సహాయం బంగాల్ ప్రజలకు చేరకుండా అడ్డుపడుతోంది. మేం వరద సహాయక నిధులను 40 సార్లు బంగాల్‌కు పంపించాం. కానీ వాటిని బాధిత కుటుంబాలకు మమత సర్కారు పంపిణీ చేయలేదు. పేదలకు చెందాల్సిన ధనాన్ని అవినీతిమయ టీఎంసీ ప్రభుత్వం లూటీ చేస్తోంది. నాకు, బంగాల్ ప్రజలకు శత్రువుగా టీఎంసీ ప్రభుత్వం మారింది. బంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళ్లు ఉండాలి. ఉచిత రేషన్ అందాలి. సంక్షేమ పథకాల ప్రయోజనాలన్నీ లభించాలి. ఇందుకోసం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క అవకాశాన్ని ఇచ్చి చూడాలి. తప్పకుండా బంగాలీలు మార్పును కోరుకుంటారని నేను నమ్ముతున్నాను" అని ప్రధాని మోదీ తెలిపారు.

## జేఎన్‌టీయూలో ప్రమోషన్లు

# అందని ద్రాక్షేనా



**హైదరాబాద్ :** జేఎన్‌టీయూలో పనిచేస్తున్న ఆచార్యులకు పదోన్నతులు అందని ద్రాక్షగా మారింది. నాలుగేళ్ల క్రితం సుమారు 54మంది అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు పదోన్నతులకు అర్హతలు కలిగి ఉన్నప్పటికీ, వర్సిటీ యాజమాన్యం కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్(సీఏఎస్) కింద ఇంటర్వ్యూలు నిర్వహించడంలో తీవ్ర జాప్యం చేసింది. తాజాగా గత డిసెంబరు 16నుంచి 18వరకు ఇంటర్వ్యూల ప్రక్రియను ముగించిన ఉన్నతాధికారులు, నెలరోజులు అవుతున్నప్పటికీ ప్రమోషన్ల ప్రక్రియను పూర్తి చేయడంలో విఫలమయ్యారు. కనీసం ఈ నెలలో అయినా ప్రమోషన్ లెటర్లు అందుతాయో, లేదోనని చేస్తున్నారు. ఉన్నతాధికారుల మోకాలడ్డు కిందిస్థాయి ఉద్యోగులు, ఆచార్యుల సంక్షేమాన్ని కాంక్షించాల్సిన ఉన్నతాధికారులే వారికి ప్రమోషన్లు రాకుండా అడ్డుకుంటున్నారా అంటే. కొంతమంది ఆచార్యులు, ఉద్యోగుల నుంచి అవుననే జవాబే వస్తోంది. కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ కింద ఇంటర్వ్యూలకు హాజరైన వారి వివరాలతో ఫైల్ ను పాలక మండలి ముందుంచితే ఎప్పుడో క్లియరెన్స్ వచ్చేదని వారంటున్నారు.

## పేదలకు పంచేందుకు కూడా

# ప్రభుత్వం వద్ద భూమి లేదు



**మహబూబ్‌నగర్ జిల్లా :** బూర్గుల రామకృష్ణారావు తర్వాత మహబూబ్‌నగర్ జిల్లా బిడ్డకు సీఎం పదవి దక్కిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో రేవంత్ రెడ్డి పర్యటించారు. జడ్చర్లలో పలు అభివృద్ధి పనులకు సీఎం, మంత్రులు శంకుస్థాపన చేశారు. జడ్చర్ల మండలం చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి భూమి పూజ చేసిన సీఎం, మహబూబ్‌నగర్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, మంత్రి దామోదర రాజనరసింహ, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. జడ్చర్లలో బహిరంగసభలో పాల్గొన్న సీఎం ప్రసంగించారు.ప్రభుత్వం వద్ద భూమి లేదు : తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని రేవంత్ రెడ్డి దశాబ్దాల క్రితం కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రాజెక్టులే ఇప్పటికీ మనకు జీవనాధారమని తెలిపారు. తాను కూడా సాగునీటి ప్రాజెక్టులు, విద్యా సంస్థలకే ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదని, పీవీ నరసింహారావు ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను పేదలకు పంచిందని పేర్కొన్నారు. ఇప్పుడు పేదలకు భూమి పంచేందుకు కూడా ప్రభుత్వం వద్ద భూమి లేదన్న రేవంత్? పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం వద్ద భూమి లేదని స్పష్టం చేశారు. సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన వారికి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థికసాయం చేస్తోందని గుర్తు చేశారు.

# మేడారం భక్తజన గూడారం



**తాడ్వాయి(ములుగు):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో శుక్రవారం భక్తజన ప్రవాహం కొనసాగింది. సంక్రాంతి సెలువుల నేపథ్యం లో పెద్ద సంఖ్యలో తరలివచ్చి తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు. జాతర పరిసరాలన్నీ భక్తజనంతో కిటకిటలాడాయి. లక్షలాది మంది భక్తులు తల్లుల పుణ్యక్షేత్రానికి చేరుకొని సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులకు ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నా నాలు ఆచరించారు. కల్యాణ కట్టల వద్ద తలనీలాలు సమర్పించుకున్నారు.ఎత్తు బంగారం(బెల్లం) నెత్తిన మోసుకొని తల్లుల గద్దెలకు చేరుకున్నారు. వడి బియ్యం, చీర సారె, పసుపు కుంకుమ, యాట మొక్కులను సమర్పించి కొబ్బరికాయలు కొట్టారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి జాతర పరిసరాల్లోని చెట్ల కింద పిల్లాపాపలతో సందడి చేస్తూ విందు భోజనాలు చేశారు. గురువారం లక్ష మందికి పైగా భక్తుల రాగా శుక్రవారం 8 లక్షల మందికి పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని అధికారులు అంచనాలు వేశారు. దీంతో రహదారులు, పార్కింగ్ స్థలాలు వాహనాలతో రద్దీగా మారాయి. అదేవిధంగా దేవస్థానం పరిసరాలు, క్యూలైన్లు, గద్దెలు భక్తులతో కిటకిటలాడాయి.ఆకర్షణీయంగా ల్యాండ్ స్కేపింగ్..తాడ్వాయి: మేడారంలోని పలు ప్రాంతాలు, రోడ్ల ప్రధాన కూడళ్లు, దేవస్థానం పరిసరాల్లో సుందరీకరణ పనులు సాగుతున్నాయి. ఇందులో భాగంగా ల్యాండ్ స్కేపింగ్ పనులు భక్తులకు కనువిందు కలిగిస్తున్నాయి. సమ్మక్క- సారలమ్మలకు ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చే భక్తులు ప్రధాన కూడళ్ల వద్ద సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. మారుమూల అటవీ ప్రాంతంలో శతాబ్దాల చరిత్ర కలిగిన ప్రకృతి దేవతలు కొలువైన మేడారం అభివృద్ధి కావడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కోర్టు పర్మిషన్‌తో బ్రహ్మాండంగా

# మళ్లీ ర్యాలీ నిర్వహిస్తాం



**హైదరాబాద్ :** ఈ రెండేళ్ల పాలనలో సీఎం రేవంత్ రెడ్డి పేర్లు మార్చడం తప్ప చేసిందేమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. టీఎస్‌ను టీజీగా మార్చారని తెలిపారు. దానివల్ల ఎవరికి లాభం జరిగిందని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి.. కాంగ్రెస్ తల్లిని తీసుకొచ్చారని మండిపడ్డారు. తెలంగాణ రాజముద్ర నుంచి చార్మినార్‌ను తీసేస్తానని అంటున్నాడని తెలిపారు. ఇప్పటికే కాకతీయ కళాతోరణాన్ని తీసేశారని పేర్కొన్నారు. దిక్కుమాలిన తుగ్లక్ పనులు తప్ప.. రాష్ట్రానికి చేసింది శూన్యమని విమర్శించారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. మీకు అధికారం ఇచ్చింది ప్రజల హక్కులు కాపాడటానికి అని రేవంత్ సర్కార్‌కు సూచించారు. కానీ మీరు చేస్తున్నదేంటి అని ప్రశ్నించారు. రెండేళ్లలో హైదరాబాద్‌లో ఒక్క కొత్త రోడ్డు వేశావా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఒక్క ఫ్లై ఓవర్ కట్టావా? అని ప్రశ్నించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని అన్నారు. కాంగ్రెస్ నాయకులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని విమర్శించారు. సికంద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బతీసిన పార్టీగా కాంగ్రెస్ మిగిలిపోతుందని కేటీఆర్ అన్నారు.రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ ఐడెంటిటీని తొలగించాలని చూస్తున్నాడని మండిపడ్డారు. అందుకే అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై ర్యాలీకి సిద్ధమయ్యారని తెలిపారు. పార్టీలకు అతీతంగా శాంతియుత ర్యాలీకి పిలుపునిచ్చారని అన్నారు. శాంతి ర్యాలీకి బీఆర్ఎస్ పార్టీని కూడా ఆహ్వానించారని తెలిపారు.కానీ వేలాది మందిని ఎక్కడికక్కడ అరెస్టులు చేశారని తెలిపారు. తమను కూడా తెలంగాణ భవన్‌లో నిర్బంధించారని చెప్పారు. అరెస్టులు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని కేటీఆర్ విమర్శించారు.

## సంగారెడ్డిలో ఎమ్మెల్యేగా

# పోటీ చేయను



**సంగారెడ్డి, జనవరి18:** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన కామెంట్స్ చేశా రు. తాను జీవితంలో సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ..' ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీని.. నేను సంగారెడ్డికి పిలిచి అవమానించానేమో అని ఫీల్ అయ్యాను. నాకోసం ఆయన సంగారెడ్డికి వచ్చారు. నన్ను గెలిపించాలని గట్టిగా ప్రచారం చేశారు. అంతగా ఆయన ప్రచారం చేసినప్పటికీ ఇక్కడి ప్రజలు నన్ను ఓడించారు. నేను చాలా ఆవేదన చెందాను. అందుకే సంగారెడ్డిలో నేను ఎమ్మెల్యేగా జీవిత ంలో పోటీ చేయను' అని అన్నారు.'రాహుల్ గాంధీ నా భుజంపై చేయివేసి జగ్గారెడ్డిని గెలిపిం చాలని అడిగితే.. నన్ను ఇక్కడి వారు ఓడించారు. నా జీవితంలో ఈ ఓటమి మరిచిపోలేనిది. నా ఓటమికి కారణం పేద ప్రజలు కాదు. సంగారెడ్డిలోని మేధావులు, కొందరు పెద్దలు మాత్రమే. రేపటి రోజు సంగారెడ్డిలో నా భార్య నిర్మలా పోటీచేసినా నేను ప్రచారానికి రాను. భవిష్యత్తులో రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లి ప్రచారం చేస్తాను. కానీ.. సంగారెడ్డిలో మాత్రం చేయను' అంటూ జగ్గారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు.

# హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి

- అతివేగమే ప్రమాదాలకు ప్రధాన కారణం
- యువతే ఎక్కువగా రోడ్డు ప్రమాదలకు బలవుతున్నారని ఆందోళన
మీ కోసం కాదూ మీ కుటుంబం కోసం హెల్మెట్
- అతివేగం కుటుంబాలను అనాథల్ని చేస్తుంది
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )
శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పరేడ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ .ఎస్. మహేందర్ .పరేడ్‌కు హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్‌ను పరిశీలించి, అధికారులు మరియు సిబ్బందికి విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, శారీరక దృఢత్వం (ఫిజికల్ ఫిట్‌నెస్) ఎంతో అవసరమని సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా సిబ్బందిని ఉద్దేశించి జిల్లా అదనపు ఎస్పీ .మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి, నిర్ణీత వేగ పరిమితుల్లో వాహనాలు నడుపుతూ రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల వివరాలను ఈ సందర్భంగా తెలియజేశారు. అధిక వేగం, అజాగ్రత్త వాహన నిర్వహణ కారణంగానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో జరిగిన హత్యల కంటే కూడా రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్న వారిలో యువత శాతం ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని పేర్కొంటూ, ప్రతి యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.సిబ్బంది ఇంటి నుండి బయలుదేరి క్షేమంగా తిరిగి ఇంటికి చేరే వరకు వారి కుటుంబ సభ్యులు ఎదురుచూస్తారని, అందువల్ల రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని సూచించారు.

చివరగా జిల్లా అదనపు ఎస్పీ .ఎస్. మహేందర్ సిబ్బందితో కలిసి ఈ క్రింది రోడ్డు భద్రత ప్రతిజ్ఞను పఠనం చేశారు:
నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనాల చట్టంలో పొందుపరచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తోటి రోడ్డు వినియోగ దారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించనని, ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దృఢసంకల్పంగా ప్రమాణం చేస్తున్నాను.
ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ .రంగా నాయక్, సీఐలు జార్జ్, మహేష్, ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపటి నుండి 4 రోజుల పాటు విద్యుత్ అంతరాయం

- ఏఈ రాజ్ కుమార్.



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : రేపటి నుండి నాలుగు రోజుల పాటు 11కెవి ములుగు ఫీడర్ సేఫ్ కూల్ ఫీడర్ పుష్పకీ ఫీడర్ శ్రేయాన్స్ ఫీడర్ విఎస్టి ఫీడర్ లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొండాపూర్, ముప్పిరెడ్డిపల్లి గ్రామ అలాగే పారిశ్రామిక వాడలో విద్యుత్ అంతరాయం ఉంటుందని కల్లకల్ ఏఈ రాజ్ కుమార్ ఓ ప్రకటన లో తెలిపారు.కొండాపూర్ పారిశ్రామిక వాడలో 33ల11కెవి సబ్ స్టేషన్ కు టవర్ల పైన లైన్ వేయడం జరుగుతుందని తెలిపారు.పారిశ్రామిక వేత్తలు గ్రామస్థులు విద్యుత్ అధికారులకు సహరించగలరని ఆయన కోరారు.

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని కలిసిన పురం మహేష్.



మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిది నవీన్ : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని మనోహరాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహేష్ ముదిరాజ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముద్దిరెడ్డిపల్లి వార్డు సభ్యులు సాదు సత్యనారాయణ, ముప్పిరెడ్డిపల్లి గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, ఉద్యమకారుడు శివ, నాయకులు నరేష్ ముదిరాజులు కలిసి శాలువాతో సత్కరించి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కాప్రా నాయక్ నగర్ బంజారా(ఎస్టీ)కాలనీలో మ్యాన్ హెూల్లను శుభ్రంచేయించినా.

- జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్





కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు–మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ కాప్రా నాయక్ నగర్ బంజారా (ఎస్టీ)కాలనీలో భూగర్భ డ్రైనేజి మ్యాన్ హెూల్ లలో మురుగు నీరు నిండి రోడ్లపై పొంగిపోర్లుతుండటంతో సంబంధిత హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి సి అధికారులకు సమాచారమిచ్చి, మురుగు శుభ్రపరుచు వాహనం తెప్పించి, వారి సిబ్బందితో మ్యాన్ హెూల్లను శుభ్రం చేయించారు. తమ కాలనీలో మురుగునీరు రోడ్లపై పొర్లడంతో మురుగు నీరు ఇళ్లలోకి, రోడ్లపైకి చేరి దురవాసనతో ఇబ్బందులు పడుతున్న విషయం విఠల్ నాయక్ కి తెలపడంతో వారు వెంట నే స్పందించి సిబ్బందితో శుభ్రం చేయించారని నాయక్ నగర్ బంజారా(ఎస్టీ)కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు విఠల్ నాయక్ ధన్యవాదములు తెలిపారు.

# మున్సిపల్ రిజర్వేషన్ల ప్రక్రియను అపహాస్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

--- బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా కీసర మండలం రాష్ట్రంలో అధికారంలోకి రావాలనే ఒక్క లక్ష్యంతో ప్రజలకు అడ్డగోలు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి రాగానే హామీలను గాలికొదిలి ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోందని బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎరుదాటగానే తెడ్డు తిరగేసినట్లుగా, మున్సిపాలిటీల్లో వార్డుల విభజన మరియు రిజర్వేషన్ల ఖరారును పూర్తిగా రాజకీయ స్వార్థానికి అనుగుణంగా, అస్తవ్యస్తంగా చేపట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనలకు నిదర్శనమని ఆయన విమర్శించారు.మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని మూడు మున్సిపాలిటీల్లో జనాభా లెక్కలు, సామాజిక సమీకరణలు పక్కనపెట్టి, కేవలం కాంగ్రెస్ పార్టీ నేతలకు లాభం చేకూర్చే విధంగా తప్పుడు లెక్కలతో రిజర్వేషన్లను ఖరారు చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. ఇది రాజ్యాంగానికి విరుద్ధమైన చర్య అని స్పష్టం చేశారు.ఈ విషయంలో బీజేపీ వద్ద ఉన్న స్పష్టమైన ఆధారాలు, నిజమైన లెక్కలతో న్యాయస్థానాలను ఆశ్రయించి కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ నిర్ణయాలపై పోరాటం చేస్తామని, ప్రజలకు న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమాన్ని ఆపబోమని ఏనుగు సుదర్శన్ రెడ్డి స్పష్టంగా ప్రకటించారు.ప్రజల హక్కుల కోసం బీజేపీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను బట్టబయలు చేస్తూ ప్రజా ఉద్యమంగా మార్చుతామని హెచ్చరించారు.

# జవహర్ నాగర్ ట్రాఫిక్ సి ఐ ఆధ్వర్యంలో నాగారం జిల్లా పరిషత్ ప్రాథమికొన్నతా పాఠశాలలో ట్రాఫిక్ మసోత్సవాలు.





కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ ట్రాఫిక్ మాస ఉత్సవాలు సందర్భంగా జడ్పీహెచ్ఎస్ నాగవరం పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ గురించి ట్రాఫిక్ పిఎస్ జవహర్ నగర్ సిఐ శివశంకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. మరియు విద్యార్థుల చే డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను జవహర్ నాగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సి ఐ చేతుల మీదుగా అంది ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిసి రాములు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.

# ప్రజా దరఖాస్తులను సుమోటోగా స్వీకరించాలి : రవి రాజ్ రాథోడ్ డిమాండ్.



కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/
మెడ్చల్––మల్కాజ్‌గిరి జిల్లాప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులు నెలల తరబడి, సంవత్సరాల తరబడి పెండింగ్‌లోనే ఉండిపోతున్నాయని ఎన్‌బిఎంఐ మెడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ ఆందోళన వ్యక్తం చేశారు.ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటువంటి దరఖాస్తులను ప్రభుత్వం సుమోటో కేసులుగా స్వీకరించి తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రజలు పదే పదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా, ప్రభుత్వం స్వయంగా ముందుకొచ్చి సుమోటోగా పరిశీలించి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రవి రాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే సహించేది లేదని, అవసరమైతే ప్రజా ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు.

# జిల్లా లోని మున్సిపల్ ఎన్నికలకు మహిళా రిజర్వేషన్లను లాటరీ ద్వారా ఖరారు చేసిన జిల్లా కలెక్టర్ మను చౌదరి.





మేడ్చల్ జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా త్వరలో జరుగబోయే ఎల్లంపేట్, మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపల్ ఎన్నికలకు గాను రిజర్వేషన్లను ఖరారు చేసి ప్రకటించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం ఉదయం 11 గశీ లకు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి , డిఆర్ఓ హరిప్రియలతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి సమావేశమయ్యారు.
ఎల్లంపేట్ 24 వార్డ్ లు, మూడుచింతలపల్లి 24 వార్డ్ లు, అలియాబాద్ 20 వార్డుకు గాను ఎస్ టి, ఎస్ సి, బి సి, మహిళ రిజర్వేషన్లను ప్రణాళికా శాఖ వారు ఆమోదించిన సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయ్మెంట్, పొలిటికల్ మరియు కాస్ట్ ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే, 2024 ననుసరించి లాటరీ పద్ధతిన రిజర్వేషన్ల వివరాలను కలెక్టర్ ప్రకటించారు.మరియు ఇందుకు సంబంధిశీచిన గజిట్ ని విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, ఎల్లంపేట్, మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు అత్యంత అవసరం

**- రోడ్డు భద్రతలో హెల్మెట్ కీలక పాత్ర**
**- ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలి**
**- మెదక్ జిల్లా ఎస్పీ . శ్రీనివాస రావు**



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు హెల్మెట్ వినియోగం అత్యంత కీలకమని మెదక్ జిల్లా ఎస్పీ .శ్రీనివాస రావు .తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా వ్యక్తిగత భద్రతకు ప్రధాన రక్షణ అని పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల చిన్న ప్రమాదం కూడా తీవ్రమైన గాయాలు లేదా ప్రాణాంతక పరిణామాలకు దారితీస్తోందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రోజువారీగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల విశ్లేషణలో, ఎక్కువగా తలకు గాయాల వల్లే ప్రాణాలు కోల్పోతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయని ఎస్పీ తెలిపారు. సరైన నాణ్యత గల మార్క్ ఉన్న హెల్మెట్ ధరించడం ద్వారా తలకు గాయాల తీవ్రతను తగ్గించవచ్చని చెప్పారు. వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు.ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు " కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాలలు, గ్రామాలు, ప్రధాన రహదారులపై అవగాహన సదస్సులు, ఫ్లెక్సీలు, ర్యాలీల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నట్లు వివరించారు.ట్రాఫిక్ నియమాలు పాటించని, హెల్మెట్ ధరించని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ఈ చర్యలు శిక్ష కోసం కాకుండా ప్రజల ప్రాణ రక్షణ కోసమేనని స్పష్టం చేస్తూ, ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించి హెల్మెట్‌ను అలవాటుగా మార్చుకొని సురక్షితంగా ప్రయాణించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఈనెల 23న చందీప్ప మరకత శివాలయానికి రానున్న సినీ నటుడు సుమన్.



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:** ప్రముఖ సినీ నటుడు సుమన్ శనివారం చందిప్ప మరకత శివాలయం మరకత శివాలయం ప్రచార కమిటీ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి సన్నిధానంలో కలిశారు. ఈ సందర్భంగా హీరో సుమన్ కు మరకత శివుని ఫోటో ను అందించి కండువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ ఈనెల 23 శుక్రవారం ఉదయం 11:30 గంటలకు శంకర్ పల్లి మండలం చందిప్ప గ్రామంలో వెలసిన మరకత శివాలయానికి వస్తున్నట్లు ఆయన దయాకర్ రాజుకు తెలిపారు.

## జనవరి 19 నుండి మైత్రి క్రికెట్ ట్రోఫీ

**- ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్**



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** జనవరి 19వ తేదీ నుండి 26వ తేదీ వరకు పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం కేంద్రంగా నిర్వహించ తలపెట్టిన మైత్రి క్రికెట్ ట్రోఫీ ఆహ్వాన పత్రికను శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు. గత 35 సంవత్సరాలుగా పటాన్చెరు పరిధిలో క్రికెట్ అభివృద్ధి కోసం మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఎం పి ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం






**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా రామాంతపూర్ డివిజన్ అధ్యక్షులు రఫిక్ ఆధ్వర్యంలో రామాంతపూర్ చిన్న చెరువు వద్ద నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా క్రీడాకారులో మానసిక ఉల్లాసం తో పాటు ఉత్సాహం నింపడానికి క్రీడలు దోహదం చేస్తాయని తెలిపారు రఫిక్ ని అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.గత ప్రభుత్వం లో 10 ఏండ్లలో పాలకులు క్రీడలను నిర్వీర్యం చేశారని పరమేశ్వర్ రెడ్డి మండిపడ్డారు.ప్రజా ప్రభుత్వం వచ్చాక గ్రామీణ క్రీడా కారులను అంతర్జాతీయ స్థాయి దాకా తీసుకెళ్ళాలనే ఉద్దేశ్యం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పాలసీ ని తీసుకువచ్చారని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం లో ప్రతి క్రీడాకారుడికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో మొహ్మద్ తోఫిక్,మహమ్మద్ రఫీక్ ఆకారపు అరుణ్,కంది శ్రవణ్,వల్లపు శ్రీకాంత్ యాదవ్,గరిక సుధాకర్,నామ్ రాజిరెడ్డి,అంగాల సందీప్ పూస సత్తయ్య గంగపుత్ర భాస్కర్ మొగిలి లింగం. బుల్లెట్ అశోక్.సందీప్. భాస్కర్. మీట్టు. జిల్లు. సత్తిరెడ్డి.వజీర్ బాబా సాయి. శాగా శ్రీధర్. అంబికా మహేష్ సూర్య.ఐకాన్ మధు. స్వామి.మొహ మ్మద్ జాంగిర్. చిన్న.కాషామల్లా శంకర్, కిషోర్. గాదె రఘు. పాషా. నర్సింగరావు. నయీమ్.రవి.పాల్గొన్నారు.

# "బస్తీ బాట" కార్యక్రమంలో ఓల్డ్ మల్లాపూర్ లో జలమండలి శాఖ ఏ.ఈ మరియు విద్యుత్ శాఖ ఏ .ఈ లతో అనిల్ కుమార్ పర్యటన

**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా మల్లాపూర్ డివిజన్ లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ జలమండలి శాఖ మరియు విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు, సమస్యలతో ఇబ్బంది పడ్తున్న పలు బస్తీలు,కాలనీలలో పర్యటించి అధికారులకు సమస్యలను వివరించారు. అలాగే గత కొన్ని రోజుల నుండి ఉన్న పెండింగ్ పనులను పూర్తిచేయాలని కోరారు.,సానుకూలంగా స్పంచించిన అధికారులు అతిత్వరలో పనులను పూర్తిచేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జలమండలి శాఖ,విద్యుత్ శాఖా అధికారులు,కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.





## జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ సత్తా చాటాలి

**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- ఎస్జీఎఫ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ట్రాక్ సూట్ల పంపిణీ..**





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుడివాడ కేంద్రంగా ఈనెల 19 నుండి 23వ తేదీ వరకు జరగనున్న స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలలో..తెలంగాణ రాష్ట్ర సత్తాను చాటాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల పటాన్చెరులో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలికల పోటీలలో విజేతలుగా నిలిచి.. గుడివాడలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు హాజరవుతున్న తెలంగాణ జట్టుకు శనివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాక్ సూట్లు, షూస్, ప్రయాణపు ఖర్చులను సొంత నిధులతో అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతహాగా క్రీడాకారుడైన తాను క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో పటాన్చెరు పట్టణంలో వివిధ క్రీడల్లో జాతీయస్థాయి పోటీలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయస్థాయి పోటీల్లోనూ మెరుగైన ప్రదర్శన అందించి తెలంగాణ రాష్ట్ర కీర్తిని ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమారి, రవి, మల్లికార్జున, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ మల్లాపూర్ బస్తీ బాట కార్యక్రమం పెండింగ్ పనులు పూర్తి చేయండి

**- జలమండలి శాఖ ఏ. ఈ., విద్యుత్ శాఖ ఏ .ఈ లతో సాయి కిరణ్ గౌడ్.**





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా మల్లాపూర్ డివిజన్ లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కప్పర సాయి కిరణ్ గౌడ్ జలమండలి శాఖ మరియు విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు. సమస్యలతో ఇబ్బంది పడ్తున్న పలు బస్తీలు,కాలనీలలో పర్యటించి అధికారులకు సమస్యలను వివరించారు. అలాగే గత కొన్ని రోజుల నుండి ఉన్న పెండింగ్ పనులను పూర్తిచేయాలని కోరారు.,సానుకూలంగా స్పంచించిన అధికారులు అతిత్వరలో పనులను పూర్తిచేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జలమండలి శాఖ,విద్యుత్ శాఖా అధికారులు,కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా లో మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు

**- కలెక్టర్ రాహుల్ రాజ్.**
**- రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ. మున్సిపాలిటీ వార్డుల మహిళా రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో...రిజర్వేషన్ ఖరారు ప్రక్రియ ని పారదర్శకం గా కలెక్టర్ నిర్వహించారు .జిల్లా లోని మెదక్ మున్సిపాలిటీ లోని 32 వార్డు లు, నర్సాపూర్ మున్సిపాలిటీ లోని 15 వార్డు ల తూప్రాన్ మున్సిపాలిటీలో 16 వార్డులకు రామాయంపేట మున్సిపాలిటీలో 12 వార్డులకు రిజర్వేషన్ ఖరారు లో భాగం గా....మున్సిపాలిటీ లకు సంబందించి వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీ ల డెడికేషన్ కమిషన్ ప్రకారం, ఎస్సీ, ఎస్టీ లకి 2011 జనాభ లెక్కల ప్రకారం, మహిళ రిజర్వేషన్ ను...జీవో 9 ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేసారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నగేష్ , ప్రత్యేక అధికారి సంధ్య,ఆర్డీవోలు , మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

# మాఘ అమావాస్య సందర్భంగా ఏడుపాయల జాతరకు పోలీస్ బందోస్తు.

- బ్రీఫింగ్‌లో సిబ్బందికి కీలక సూచనలు చేసిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
మాఘ అమావాస్య సందర్భంగా ఏడుపాయల వనదుర్గమ్మ వద్ద స్నానలను ఆచరించే భక్తుల దృశ్య మెదక్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ .ఎస్. మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా జాతర బందోబస్తు ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మాఘ అమావాస్య విధుల నిర్వహణపై నిర్వహించిన బ్రీఫింగ్‌లో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ గారు సిబ్బందికి కీలక సూచనలు చేశారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించాలని, క్యూ లైన్లు, బారికేడ్ల వద్ద ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.జాతర నిర్వహణను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, ప్రధాన రహదారులపై సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి జాతర మొత్తం నిరంతర నిఘాలో ఉంచినట్లు వివరించారు. భక్తులు పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని, వాహనాలను కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోనే నిలిపి సహకరించాలని కోరారు.మహిళల భద్రత కోసం షీ టీమ్స్, మహిళా పోలీసు సిబ్బంది, మఫ్టీ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, దొంగతనాలు, గొడవలు వంటి అవాంఛనీయ ఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జాతర బందోబస్తును మూడు సెక్టార్లుగా విభజించి, జిల్లా ఎస్పీ గారి స్వీయ పర్యవేక్షణలో సుమారు 250 మంది అధికారులు, సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే స్నానాలు చేయాలని, లోతట్టు ప్రాంతాలు లేదా ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.జాతర సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే డయల్ 100 లేదా సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. భక్తులు పోలీసు సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనం పూర్తి చేసుకొని సురక్షితంగా తిరిగి వెళ్లాలని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ .విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, జర్జ్ ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.

# గల్లీ నుంచి ఢిల్లీ వరకు కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యం: పంజాల అశోక్ గౌడ్

**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం గల్లీ నుంచి ఢిల్లీ వరకు కాషాయ జెండా ఎగరడమే లక్ష్యంగా ప్రతి బీజేపీ కార్యకర్త పనిచేస్తున్నారని గజ్వేల్ మండల బీజేపీ అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో బీజేపీ విజయడంకా మోగడమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛమైన, పారదర్శక పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.మహారాష్ట్ర లో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులు పటాకులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఉప్పల మధుసూదన్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప్పల మధుసూదన్ బండారి మహేష్ లు మాట్లాడుతూ దేశ



ప్రజలంతా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై బీజేపీకి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. తెలంగాణలో అధికార సాధనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నామని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపా లిటీపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిల్వర్ జనార్ధన్,పెండ్యాల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప స్వామి,జిల్లా నాయకులు ఏగొండ,ఆలేటి సుమతి,ఆనంద్ గౌడ ,కర్నాల శ్రీనివాస్, మహేష్ చారి,ఐల మహేందర్, వెంకట్రాంరెడ్డి,పవన్ కుమార్, అనిల్ బజరంగ్దళ్,రమేష్,పవన్ కుమార్,కొన్ని రాజశేఖర్ రెడ్డి,లక్ష్మణ్ రెడ్డి, రవి,మహిళా నాయకురాలుమంతూరి మమత, జీడిపల్లి మధు,రాజేశం,మల్లేశం , రాజు, , నరసింహులు, రంజిత్ కుమార్, సంజయ్, స్వామి, నవీన్ కుమార్ పాల్గొన్నారు

# బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి తీన్మార్ మల్లన్న పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపినా

- పనగట్ల చక్రపాణి గౌడ్





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం టీ ఆర్ పి మేడ్చల్ జిల్లా అద్యక్షులు పనగట్ల చక్రపాణి గౌడ్ ఎం ఎల్ సీ తిన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజులు మరిన్నీ జరుపుకోవాలని, బహుజనుల అధికార సదకుడుగా నిలవాలని, ఇలాగే బడుగు బలహీన వర్గాల ఆశీసులతో జీవితం లో మరిన్ని ఉన్నతమైన పదవులు అలంకరించి ప్రజాసేవలో స్థిర స్థాయిగా నిలవాలని అకక్షించారు. ఈ కార్యక్రమం లో టి ఆర్ పి మేడ్చల్ జిల్లా అధ్య క్షులు పనగట్ల చక్రపాణి గౌడ్ , తోపాటు జిల్లామహిళా అధ్యక్షు రాలు నీరుడు షాలిని, బన్నాపురం నాగరాజు, నీరుడు బాబు, భాస్కర్ , లోకేష్ గారు,మహేష్ మరియు ఇతర నాయ కులు పాల్గొని తిన్మార్ మల్లన్న కి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# గుమ్మడిదల మున్సిపల్ లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం
- ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఇన్‌చార్జ్, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని చంద్ర రెడ్డి గార్డెన్స్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సి.జి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ నియమించిన ఇన్‌చార్జ్, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని విజయ పథంలో నడిపించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం పోరాటం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల గ్యారంటీ కార్డు ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలకు సంబంధించిన బాకీ కార్డులను ప్రతి వార్డు, ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఇన్‌చార్జులు ఆర్.సి.పురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా పంచాయితీ సెక్రెటరీలకు అవగాహన.

- స్వచ్ఛభారత్ యాత్ర కార్యక్రమంలో భాగంగా
-క్లీనప్ డ్రైవ్ పై కలెక్టరేట్ లోని అధికారులకు,
పంచాయతీ సెక్రటరీలకు అవగాహన కార్యక్రమంలి
- ఏర్పాటు చేయనైనదని డిఆర్డిఓ శ్రీనివాసరావు అన్నారు





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవంతంగా నడుస్తున్న స్వచ్ఛ్ భారత్ యాత్ర వాహనం 07 రోజులో భాగంగా మెదక్ కలెక్టరేట్ కు చేరుకోవడం జరిగింది, ప్లాస్టిక్ ను సేకరించి .వాటిని మిషనరీ లో వేయడం , తడి చెత్త పొడి చెత్త సేకరణ వాడిని డిస్పోస్ చేయడం వల్ల వచ్చే వేస్ట్ తోటి వస్తువుల తయారీ.జిల్లా అధికారులతో పాటు, గ్రామపంచాయితీ సెక్రటరీలకు క్లీనప్ డ్రైవ్ పై అవగాహన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు పాల్గొని ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవంతంగా నడుస్తున్న స్వచ్ భారత్ యాత్ర ప్లాస్ట్ ఇండియా, ప్రపంచంలోకెల్లా ప్లాస్టిక్ ఎగ్జిబిషన్ కు సంబంధించి వాహనం ద్వారా ప్రతి జిల్లాకు స్వచ్ఛభారత్ సిబ్బంది 41 కిలోమీటర్ల ప్రతిరోజు కాలినడకన వెళ్తూ ప్లాస్టిక్ కలెక్ట్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం ఏడవ రోజులో భాగంగా మెదక్ జిల్లా కలెక్టరేట్ కు చేరుకోవడం జరిగిందన్నారు.క్లీనప్ డ్రైవ్ పై అవగాహన కల్పించారన్నారు.క్లీనప్ డ్రైవ్ అంటే సమాజంలోని ప్రజలు, స్వచ్ఛంద సేవకులు కలిసికట్టుగా తమ పరిసరాలను, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేసే కార్యక్రమం; ఇది చెత్తను తొలగించి పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా, పారిశుధ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి, స్థానిక ప్రజలలో పర్యావరణ స్పృహను పెంచుతుందని .. ఈ డ్రైవ్‌లు సాధా రణంగా చెత్త ఏరివేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం, మొక్కలు నాటడం వంటి కార్యకలాపాలను కలిగి ఉంటాయి, దీనివల్ల సమాజంలో పరిశుభ్రత పెరుగుతుం దన్నారు.క్లీనప్ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశం చెత్తను తొలగించి, పర్యావరణాన్ని ఆరోగ్యకరంగా ఉంచడమే అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

# జిన్నారం లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం







**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
రాబోయే మున్సిపల్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశానికి సిద్దిపేట వాస్తవ్యులు పాల సాయి, అలాగే పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు సమావేశానికి జిన్నారం వెంకటేష్ గౌడ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన పార్టీ బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. రైతు, పే, మహిళ, యువత కోసం ఆలోచించి అమలు చేసిన చరిత్ర బీఆర్ఎస్‌కే ఉందని అన్నారు.అదే సమయంలో ఎన్నికల ముందు గారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.మహిళలకు నెలకు ?2500 ఇస్తామని చెప్పిన హామీ ఏమైందివిద్యార్థులకు తోడుగా ఉంటామని చెప్పిన విద్యాభరోసా కార్డులు ఎక్కడ ఉన్నాయి?యువతకు స్కూటీలు ఇస్తామని చెప్పిన మాటలు ఏమయ్యాయి?వృద్ధులు, వికలాంగులకు ఇచ్చే పెన్షన్లు సకాలంలో అందుతున్నాయా?అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ఇచ్చిన గారెంటీలన్నీ నేడు ప్రజల్లో ఫెయిల్ అయ్యాయనే చర్చకు కారణమయ్యాయని, హామీలు చెప్పడంలో ముందుండే కాంగ్రెస్ అమలు విషయంలో పూర్తిగా విఫలమైందని అన్నారు.ఇక బీఆర్ఎస్ పాలనను గుర్తు చేస్తూ-రైతుకు నిజమైన భరోసాగా రైతుబంధు పథకం ద్వారా ప్రతి ఎకరాకు సంవత్సరానికి ?10,000 నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు.పంట పెట్టుబడుల కోసం రైతు ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చేసిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని గుర్తు చేశారుకాంగ్రెస్ పాలనలో గందరగోళం, హామీల గందరగోళం ఉంటే,బీఆర్ఎస్ పాలనలో మాత్రం స్పష్టత, అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు స్పష్టంగా కనిపించిందని అన్నారు.అందుకే రాబోయే జిన్నారం మున్సిపల్ ఎన్నికలోబీఆర్ఎస్ పార్టీ జెండాను జిన్నారం మున్సిపాలిటీలో తప్పకుండా ఎగరవేస్తామని, కార్యకర్తల సమిష్టి కృషితో పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోగోవర్ధన్ రెడ్డి , బొల్లారం బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , జగన్నాథ్, రాజేష్ ,మండల పార్టీ అధ్యక్షులు, ఇతర సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లుమరియు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# భారీ శబ్దంతో పేలిన వాషింగ్ మెషిన్ హైదరాబాద్‌లో కలకలం



**హైదరాబాద్, జనవరి 17:** నగరంలో మరోసారి వాషింగ్ మెషిన్ పేలుడ ఘటన కలకలం రేపుతోంది. ఇటీవల.. అమీర్‌పేటలోని ఓ ఇంట్లో వాషింగ్ మెషిన్ పేలిన ఘటన మరువక ముందే కృష్ణానగర్‌లో అలాంటి ఘటనే చోటు చేసుకుంది. మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోఅబశ్రీశ్రీని ఓ ఇంట్లో రన్నింగ్‌లో ఉన్న వాషింగ్ మెషిన్ ఒక్కసారిగా పేలింది. బట్టలు ఉతకేందుకు.. మెషిన్ ఆన్ చేసి ఉంచగా.. అకస్మాత్తుగా పేలుడు సంభవించింది. రన్నింగ్‌లో ఉండగానే భారీ శబ్దంతో పేలిపోయింది.పేలుడు ధాటికి ఆ వాషింగ్ మిషన్ ముక్కలు ముక్కలైంది. అయితే.. ఘటనా సమయంలో వాషింగ్ మెషిన్ దగ్గర ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పేలుడు ప్రభావంతో ఇంట్లోని వస్తువులు దెబ్బతిన్నాయి. ఒక్కసారిగా వాషింగ్ మెషిన్ పేలడంతో ఇంట్లోని వారు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు.కాగా.. ఇటీవల కాలంలో ఇలాంటి ఘటనలు హైదరాబాద్‌లో తరుచుగా చోటు చేసుకున్న విషయం తెలిసిందే. గత నవంబర్‌లోనూ అమీర్‌పేట్‌లోని ఒక ఇంటి బాల్కనీలో వాషింగ్ మెషిన్ రన్నింగ్‌లో ఉండగా భారీ శబ్దంతో పేలి తునాతునకలైంది. ఆ ఘటనలోనూ ఎవరూ మెషిన్ దగ్గర లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. అలాగే.. డిసెంబర్ 2025లో ఎస్ఆర్ నగర్ పరిధిలో వాషింగ్ మెషిన్ పేలిన ఘటనలో కంపెనీపై కేసు నమోదైంది. ఇలా తరచుగా వాషింగ్ మెషిన్‌లు పేలుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.

# హైదరాబాద్‌లో హాట్ ఎయిర్ బెలూన్ షోలో అపశృతి



**హైదరాబాద్, జనవరి17 :** హైదరాబాద్ నగర శివారులో నిర్వహిస్తున్న హాట్ ఎయిర్ బెలూన్ షోలో అపశృతి చోటుచేసుకుంది. సాంకేతిక సమస్య కారణంగా రెండు హాట్ ఎయిర్ బెలూన్‌లు ఇబ్రహీంబాద్ చెరువు -- మంచిర్యాల దేవాలయం సమీపంలో అత్యవసరంగా ల్యాండ్ కావాల్సి వచ్చింది. అయితే.. బెలూన్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బెలూన్‌లో ఉన్న ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు.ఘటనకు కారణమిదే..ఈ ఘటన శుక్రవారం.. గోల్కొండ నుంచి గండిపేట్ వైపు ప్రయాణిస్తున్న సమయంలో చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. హాట్ ఎయిర్ బెలూన్‌లో అవసరమైన స్థాయిలో గాలి లేకపోవడంతో, నియంత్రణ కోల్పోయే పరిస్థితి తలెత్తింది. దీంతో పైలట్ వెంటనే పరిస్థితిని అంచనావేసి చెరువు పక్కన అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు బెలూన్ విషయాన్ని గమనించి అధికారులకు సమాచారమిచ్చారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే నిర్వాహకులు, సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.తప్పిన ప్రాణాపాయం.హాట్ ఎయిర్ బెలూన్ సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించడంతో బెలూన్ సురక్షితంగా దిగింది. ప్రయాణికులను ఒక్కొక్కరుగా బయటకు తీసుకురావడంతో ఎలాంటి ప్రాణనష్టమూ జరగలేదు. ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో హాట్ ఎయిర్ బెలూన్ షోలో జరిగిన ఈ అపశృతి క్షణకాలం ఉత్కంఠకు గురిచేసినా.. సిబ్బంది అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. ఇబ్రహీంబాద్ చెరువు సమీపంలో ల్యాండ్ అయిన రెండు బెలూన్లలో ఉన్నవారంతా సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలకు ఊరుకో బండి ఇంటికో మహిళా తరలిరావాలి




**రామగిరి:** ఈ నెల 25 నుండి 28 వరకు హైదరాబాద్ నగరంలో జరుగనున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల ప్రారంభ రోజు 25వ తేదీన నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. శఅబశ్రీశ్రీనివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. యువతీ--యువకులు దేశ భవిష్యత్‌కు బాధ్యత వఅబశ్రీశ్రీహించాల్సి ఉన్నదని, వారికి సరైన మార్గదర్శనం కోసం మహిళా సంఘం వివిధ ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. విద్యపై దృష్టి పెట్టాలని, మత్తు పదార్థాలు--మద్యపానం వంటి చెడు అలవాట్లను విడనాడాలని యువతకు ఆమె పిలుపునిచ్చారు.మహిళలపై జరుగుతున్న దాడులకు మద్యం, అశ్లీలత వంటి సామాజిక వ్యాధులే కారణమని, ప్రభుత్వాలు వీటిని నిరోధించడంలో గట్టి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టం అమలులో ఘోరంగా విఫలమైందని, వెంటనే చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆమె అన్నారు. తెలంగాణలో ఐద్వా జాతీయ మహాసభలు జరగడం ఇదే మొదటిసారి అని, దేశ వ్యాప్తంగా వెయ్యి మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, అధ్యక్షురాలు పోలిపోయిన వరలక్ష్మి, రాష్ట్ర సభ్యురాలు కొండ అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు జిట్టా సరోజ, తుమ్మల పద్మ పాల్గొన్నారు.

# జగ్గారెడ్డి కామెంట్స్

**సంగారెడ్డి జిల్లా:**



రాహుల్ గాంధీని సంగారెడ్డికి పిలిచి ఇన్సల్ట్ చేసిననేమో అని నేను ఫీల్ అయ్యా. నాకోసం రాహుల్ గాంధీ సంగారెడ్డికి వచ్చి నన్ను గెలిపించాలని ప్రచారం చేస్తే నన్ను ఇక్కడ ఓడించారు..అందుకే సంగారెడ్డిలో నేను ఎమ్మెల్యేగా జీవితంలో పోటీ చేయను.నా భుజం పై చేయి వేసి జగ్గారెడ్డిని గెలిపించాలని అడుగుతే నన్ను ఇక్కడి వారు ఓడించారు.నా జీవితంలో ఇది మరిచిపోలేనిదినా ఓటమికి కారణం పేద ప్రజలు కాదు..ఇక్కడి మేధావులు.. పెద్దలదిరేపు సంగారెడ్డిలో నా భార్య నిర్మలా పోటీ చేసిన కూడా నేను ప్రచారానికి రానురాష్ట్రంలో నేను ఎక్కడికైన వెళ్ళి ప్రచారం చేస్తా కానీ.. సంగారెడ్డిలో ప్రచారం చేయను

# మున్సిపల్ చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ నిర్మూలన ప్రతిజ్ఞ

- పాల్గొన్నా టీ ఆర్ పి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పసగట్ల చక్రపాణి గౌడ్..







**మేడ్చల్ జిల్లా కాప్ర మండలం** కుషాయిగూడలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ ని శాశ్వతంగా నిర్మూలించాలని బాధ్యతను గుర్తుచేసుకుంటూ మున్సిపల్ అధికారులు మరియు కుషాయిగూడ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ రోజు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.-- నా ఇంట్లో, నా వీధిలో, నా వార్డులోచెత్తను ఎక్కడపడితే అక్కడ వేయనని,-- తడి చెత్తను - పొడి చెత్తను వేరు చేసి ఇస్తామని, -- ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించాలని దృఢంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది.తదనంతరం కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది చేసే శుభ్రత కార్యక్రమాలకు మనందరం పూర్తిగా సహకరించాలని.స్వచ్ఛతే సంపద అని నమ్ముతూనా కుటుంబాన్ని, నా పొరుగువారిని కూడా శుభ్రత దిశగా నడిపించాలని,శుభ్రమైన ఊరు-- ఆరోగ్యమైన ప్రజలు అనే లక్ష్యంతో మనం అందరం కలిసి పని చేస్తూ ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్, జవాన్ రాజన్, ఏస్ ఆఫ్ లక్ష్మి మరియు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, పద్మ రెడ్డి , రాగుల వాసుదేవ ముదిరాజ్ , చిత్తుల కిషోర్ గౌడ్, కొడకండ్ల యాదయ్య , చల్ల వెంకటేష్ , సారా వినోద్ , చిదం బాలనర్సింహా వంశరాజ్ , మార్కెట్ లక్ష్మి నారాయణ , నలచెరువుల జనార్దన్, సారా శ్రీధర్ ముదిరాజ్ , దయానంద్ , పిట్ల రాజు ముదిరాజ్ , అంజి యాదవ్, కాసుల నందం గౌడ్ , రమేష్ , బన్నాపురం నాగరాజు , దూసరి శంకర్ గౌడ్ , లావణం శ్రీనివాస్ , నీరుడు బాబు, అనిల్ యాదవ్, బుడంపల్లి రగుపతి గౌడ్ , మణికిరణ్ భాస్కర్ , లోకేష్ , వరలక్ష్మి కుషాయిగూడ వర్తక వ్యాపారస్తులు ఓం ప్రకాష్ అయిమాత షాప్ ఇతర వ్యాపారస్తులు పాల్గొనడం జరిగింది.

# నల్లగొండను స్మార్ట్ సిటీ చేయడమే లక్ష్యం



**నల్లగొండ :** నల్లగొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్లగొండ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అన్నేశ్వర గుట్ట వద్ద అమృత్-2 పథకం కింద రూ. 1.45 కోట్ల వ్యయంతో నిర్మించిన 1,100 కిలో లీటర్ల తాగునీటి ట్యాంకును ప్రారంభించారు. మూడు కోట్ల 14 లక్షల 60 వేల వ్యయంతో వల్లభరావు చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. లెప్రసీ కాలనీలో రూ. 3 కోట్లతో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. లతీఫ్ సాబ్ గుట్ట సమీపంలో రూ.50 లక్షలతో టి ఏ టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో నిర్మించిన ఎస్ ఈ-2 యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. రూ.68.83 లక్షల వ్యయంతో సుందరీకరించనున్న మోతికుంట పనులకు శంకుస్థాపన చేశారు. నూతనంగా ప్రారంభించిన ఎస్ఈ కార్యాలయం వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ.. సమస్యలు లేని పట్టణంగా నల్లగొండను తీర్చిదిద్దుతానన్నారు. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో నల్లగొండ మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేస్తూ బిల్లు పాస్ చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మేలో జరగనున్న మేయర్ ఎన్నికల్లో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కు తొలి మేయర్ రానున్నారని ఆయన వెల్లడించారు. నల్లగొండ పట్టణంలో రూ.272 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నీటి సరఫరా పథకాలను చేపట్టడం జరిగిందని, రూ.53 కోట్లతో టి యుఎఫ్ ఐడిసి ద్వారా రోడ్లు, మురికి కాలువల నిర్మాణం పనులు జరుగు తున్నాయని, మరో రూ.109 కోట్లతో సి సి రోడ్లు, రూ.9 కోట్లతో పట్టణం నలువైపులా సబ్ స్టేషన్లను చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా శనివారం రెండు సబ్ స్టేషన్లు ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే రూ.900 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు చేపట్టనున్నామని, మార్చిలోపు లతీఫ్ సాబ్ గుట్ట పనులను పూర్తి చేస్తామని, బ్రహ్మంగారి గుట్ట వద్ద అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, ఎవరు ఊహించని రీతిలో నిధులను తీసుకువచ్చి నల్లఅబశ్రీశ్రీగొండఅబశ్రీశ్రీను అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్‌లో నల్లగొండను స్మార్ట్ సిటీగా చేయాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.27 కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులు సైతం పూర్తి చేయడం జరిగిందన్నారు.రూ.60 వేల కోట్లతో రాష్ట్ర రహదారుల అభివృద్ధిరాష్ట్రంలో రహదారుల అభివృద్ధిలో భాగంగా రూ.60 వేల కోట్లతో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, రూ.20 వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల ప్రణాళిక నడుస్తున్నదని, మన్ననూరు- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ వంటి వాటిని చేపట్టడం జరిగిందని మంత్రి వెల్లడించారు. లెప్రసి కాలనీ వద్ద ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి కాంపౌండ్ వాల్ మంజూరు చేశారు. మోతికుంట అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి భవనానికి కలర్లు, ఫ్యాన్, బొమ్మలు మంజూరు చేశారు.ఈ కార్యమాల్లో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, స్థానిక సంస్థల అదనపు ఇన్‌చార్జి కలెక్టర్, ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, ట్రాన్స్ కో చీఫ్ ఇంజినీర్ బాలస్వామి, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ప్రజారోగ్య పర్యవేక్షక ఇంజినీర్ వెంకటేశ్వర్లు, ట్రాన్స్ కో ఎస్ఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేశ్, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిందే



**హైదరాబాద్, జనవరి 17:** రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు( పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందిం చారు. దాదాపు 5 వేల సర్పంచ్ స్థానాలకు పోటీ చేశామని.. గతంలో కంటే బీజేపీ సర్పంచ్‌ల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతమైందని.. ఇందుకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు.బీఆర్ఎస్ ముక్కలవడం ఖాయం.బీఆర్ఎస్ పార్టీ త్వరలో ముక్కలవుతుందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ బీజేపీ చీఫ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లడం, సభలు నిర్వహించడం తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం కమిషన్‌గా మారిపోయిందని, పారిశ్రామికవేత్తలను బెదిరిస్తుందని ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పెద్దఎత్తున నిధులు అందిస్తోందని.. వాటితోనే అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాజెక్టులకు, విద్యాలయాలకు భూమి కేటాయించడం లేదని ఆయన విమర్శించారు.అబద్ధాలు ప్రచారం.కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏమీ చేయలేదని రాంచందర్ రావు విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేంద్ర నిధులతోనే చేయవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర పథకాలపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని.. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల త్రివేంద్రం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేశామని.. కేరళలో కార్యకర్తలపై దాడులు జరిగినా పట్టువదలకుండా పనిచేశామని, ముంబై కార్పొరేషన్‌లోనూ గెలిచామని గుర్తుచేశారు. బీఎంసీ ఎన్నికల్లో 29 మున్సిపాలిటీల్లో 25 స్థానాల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు.

# ఆదివాసీలపై పోలంపల్లి సర్పంచ్ అరాచకం



**కారేపల్లి, జనవరి 17 :** ఖమ్మం జిల్లా సింగరేణి (కారేపల్లి) మండలం పోలంపల్లి గ్రామ పంచాయతీలో ఇటీవల కాంగ్రెస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్ దారావత్ హేమలత, ఆమె భర్త, మిషన్ భగీరథ ఏఈ ధరావత్ బాలాజీతోపాటు మరికొంత మంది కలిసి ఆదివాసి గిరిజనులపై అరాచకాలకు పాల్పడుతున్నారని పోలంపల్లి నాగయ్య గుంపునకు చెందిన ఆదివాసి గిరిజనులు శనివారం కారేపల్లి పోలీసులను ఆశ్రయించారు. అనంతరం స్థానిక కొమరం భీమ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసి పోరాట హక్కుల సమితి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ రాంప్రసాద్, తుడుం దెబ్బ జిల్లా నాయకుడు పూనెం శివరాములు మాట్లాడారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలంపల్లి గ్రామ పంచాయతీలో ఆదివాసి గిరిజన బిడ్డ పూనెం హిమబిందు స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోవడం జరిగిందన్నారు.అయితే ఆదివాసి కోయ కుటుంబానికి చెందిన హిమబిందు ఎన్నికల్లో పోటీ చేయడాన్ని జీర్ణించుకోలేక గెలుపొందిన బంజారా కులానికి చెందిన సర్పంచ్ హేమలత, అతని భర్త బాలాజీతో పాటు ఇంకొంత మంది కలిసి కోయ కులస్తుల మధ్య గొడవలు సృష్టిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇంకోసారి కోయ కులస్తులు ఎన్నికల్లో పోటీ చేస్తే చంపుతామని పరోక్షంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే అండదండలతో అమాయక ఆదివాసీ గిరిజనులను అక్రమ కేసుల్లో ఇరికిస్తు న్నారన్నారు. వారి అరాచకాలకు పోలీసులు సైతం సహకరిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు కనీసం విచారణ చేపట్టకుండానే కేసులు నమోదు చేస్తున్నారన్నారు.ఆదివాసీ గిరిజనులపై కాంగ్రెస్ సర్పంచ్, ఆమె భర్త, అనుచరులు చేస్తున్న అరాచకాలను అరికట్టి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం కానునట్టు వెల్లడించారు. ఈ విషయమై ఆదివాసి జిల్లా రాష్ట్ర సంఘం నాయ కులతో కూడా చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెండెకట్ల యాకయ్య దొర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ జేఏసీ చైర్మన్ తాటి రామారావు, మండలం తుడుం దెబ్బ అధ్యక్షుడు వట్టం నాగేశ్వరరావు, ఆదివాసి జేఏసీ జిల్లా జనరల్ సెక్రటరీ ఈసాల రాంబాబు,జిల్లా నాయకులు ఎట్టి సత్యనారాయణ,జబ్బ శివరాం,కోరస సంజీవ్ పాల్గొన్నారు.

# అస్తిత్వం కోసం పోరాడుతుంటే అక్రమ అరెస్టులు అన్యాయం



**సికింద్రాబాద్ :** మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు కోసం శనివారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి శాంతి ర్యాలీకి మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఉదయం నుండే పెద్ద సంఖ్యలో మోహరించి అక్రమ అరెస్టులు చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ యువనేత తలసాని సాయి కిరణ్ యాదవ్ నల్ల దుస్తులు ధరించి నల్ల బెలూన్లతో సికింద్రాబాద్ బచావ్ నినాదాలతో నిరసన తెలుపుతూ ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్దకు వెళుతుండగా పోలీసులు అరెస్ట్ చేసి గోషామహల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తామన్నా అక్రమంగా అరెస్టులు చేసి 144 సెక్షన్, కర్ఫ్యూ అమలులో ఉందా అన్నట్లు వేలాదిమంది పోలీసులు వచ్చి ర్యాలీని అడ్డుకోవడాన్నితీవ్రంగా ఖండించారు. జంట నగరాలు అంటేనే హైదరాబాద్, సికింద్రాబాద్‌లు అని గుర్తింపు ఉందని, అలాంటి సికింద్రాబాద్ చరిత్ర, అస్తిత్వం లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. తమ అస్తిత్వం కోసం పోరాడుతుంటే అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయం అన్నారు. ఈ నెల 5వ తేదీన ర్యాలీకి అనుమతి కోరితే ఉద్దేశ పూర్వకంగా శుక్రవారం రాత్రి అనుమతిని రిజెక్ట్ చేశారని చెప్పారు.ర్యాలీకి అనుమతి లేకుంటే ర్యాలీకి ముందురోజు పోలీసు అధికారులు తాము చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు కదా అని ప్రశ్నించారు. అరెస్టులతో తమ ఉద్యమం ఆగదని చెప్పారు. ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారని, రెట్టింపు ఉత్సాహంతో ఫిబ్రవరి మొదటి వారంలో పెద్ద ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.

# వైసీపీకి అమరావతి పాపమే శాపమైంది: మంత్రి పార్థసారథి

**అమరావతి, జనవరి 17:** రాజధాని అమరావతి అభివృద్ధిపై మంత్రి కొలుసు కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. సీఎం చంద్రబాబు పిలుపునకు 29వేల మంది రైతులు ముందుకు వచ్చి 33వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది ప్రపంచంలోనే అరుదైన సంఘటన అని మంత్రి అన్నారు. 2014లో అసెంబ్లీలో అమరావతికి మద్దతిచ్చిన జగన్ రెడ్డి.. 2019 ఎన్నికల ముందు అక్కడే ఇల్లు కట్టుకున్నానని ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక దానిని నాశనం చేయడం ఘోరమైన నమ్మకద్రోహమని ఆరోపించారు. మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ఐదేళ్లు కాలయాపన చేసి, ఒక్క రాజధానినైనా నిర్మించకుండా రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారని.. ఇది తుగ్లక్ పాలనకు సమానమని మంత్రి విమర్శించారు. ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే. అమరావతిని ఎడారిగా, శ్మశానంతో పోల్చి, కమ్మరావతి – బ్రహ్మరావతి వంటి నీచమైన మాటలతో ప్రాంతీయ, కుల విద్వేషాలు రెచ్చగొట్టడంతో వైసీపీ రాజకీయాల స్థాయిని బయటపెట్టిందని పేర్కొన్నారు. న్యాయం కోసం శాంతియుతంగా ఉద్యమించిన రైతులు, మహిళలపై పోలీసులతో దౌర్జన్యం చేయించి ఉద్యమాన్ని అణచివేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించిందని మంత్రి ఆరోపణలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజల కోపానికి గురైన వైసీపీకి అమరావతి పాపమే శాపమైందని.. కేవలం 11 సీట్లకే పరిమితమైందన్నారు. నదీ



ఒడ్డున రాజధాని ఎందుకు అని ప్రశ్నించే జగన్‌కు.. లండన్, వాషింగ్టన్, కైరో వంటి ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే అభివృద్ధి చెందిన విషయం తెలియకపోవడం ఆశ్చర్యకరమని ప్రమాణాలతో. ఒకప్పుడు.. సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన చంద్రబాబు.. ఇప్పుడు అమరావతిని క్వాంటం వ్యాలీగా మార్చి రాష్ట్ర భవిష్యత్తుకు దారి చూపిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, నాబార్డ్ నుంచి వేల కోట్ల నిధులు సమీకరించి అమరావతిలో పనులను వేగంగా ప్రారంభించిందని మంత్రి తెలిపారు. అమరావతిలో భూముల విలువ పెరగడం ద్వారా వచ్చే ఆదాయంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న స్పష్టమైన ఆర్థిక దృష్టితో ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు. 30 శాతం గ్రీన్ కవర్, 10 శాతం వాటర్ బాడీస్‌తో.. పర్యావరణానికి హానిలేకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు. జగన్.. అసెంబ్లీకి రా. విధానంలో పెట్టుబడులు పెడితే అరెస్ట్ చేస్తామని బెదిరించడం ద్వారా జగన్ పెట్టుబడిదారులను భయపెట్టి, గతంలో సోలార్ ఒప్పందాల రద్దుతో రాష్ట్రానికి వేల కోట్ల నష్టం తెచ్చారని పార్థసారథి ఆరోపించారు. జగన్‌కు నిజంగా ప్రజలపై ప్రేమే ఉంటే.. రాజధానిపై ఉన్న సందేహాలను అసెంబ్లీకి వచ్చి చర్చించాలి తప్ప, బయట ఉండి విష ప్రచారం చేయడం సరైన రాజకీయ ధోరణి కాదన్నారు. 2027–28 నాటికి అంతర్జాతీయ స్థాయి అమరావతిని, అలాగే పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

# వైసీపీ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి బిగ్ షాక్



**అమరావతి:** వైసీపీ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) నోటీసులు జారీ చేసింది. ఏపీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈ నెల 22వ తేదీన ఈడీ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ఇప్పటికే ఈ కేసులో విస్తృత స్థాయిలో విచారణ చేపట్టిన ఈడీ అధికారులు.. ఇప్పుడు కీలక నేతలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఏపీ లిక్కర్ స్కామ్‌లో భారీగా అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. లిక్కర్ పాలసీ అమలు సమయంలో పెద్దఎత్తున హవాలా లావాదేవీలు, మనీ లాండరింగ్ జరిగాయని ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంలో పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, ప్రైవేట్ వ్యక్తుల పాత్ర ఉందని ఈడీ అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే విజయసాయిరెడ్డికి నోటీసులు జారీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. లిక్కర్ స్కామ్‌లో ఆయన పాత్రపై వివరణ ఇవ్వాలని ఈడీ కోరినట్లు సమాచారం. ఇప్పటికే పలువురిని విచారించిన అధికారులు.. కీలక ఆధారాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది.

# పొలిటికల్ పండగెప్పుడు

**ఏలూరు:** పార్టీకి దీర్ఘకాలంగా వెన్నంటే నడిచాం. అప్ప టి వైసీపీ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టి వేధించినా వెనకడుగు వేయలేదు. భవిష్యత్‌పై ఆశతో ముందుకే నడిచాం. అధికారంలోకి వచ్చిన వెంటనే పదవులు కల్పిస్తారని భావించాం. కానీ, ఏడాదిన్నర గడిచినా పట్టించుకోవడం లేదు. కూటమి ధర్మం అంటూ మమ్మల్ని పక్కన పెట్టేస్తున్నారు. నామినేటెడ్ పదవుల్లో ఎప్పుడు నియమిస్తారు. మా రాజకీయ జీవితాల్లో సంక్రాంతులు ఇంకెప్పుడు వస్తాయి' అంటూ ఏలూరు జిల్లాకు చెందిన ద్వితీయశ్రేణి నాయకులు, ముఖ్య కేడర్ తెలుగుదేశం పార్టీ అధిష్ఠానాన్ని ప్రశ్నిస్తోంది. జిల్లావ్యాప్తంగా నామినేటెడ్ పదవులను ఆశించినా ఇప్పటికి అధిష్ఠానం ఎందుకు కినుక వహిస్తుందో తెలియడం లేదంటూ టీడీపీ సీనియర్ నేతలతోపాటు జనసేనలోను పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దెందులూరు, ఉంగుటూరు, ఏలూరు నియోజకవర్గాల్లో నామినేటెడ్ పదవులు అందుకున్న వారితో కొంత మెరుగ్గా ఉన్నాయి. మండల స్థాయిలో నామినేటెడ్ పదవుల్లో కొంతమేర సమతూకం పాటించినా ఆలయ కమిటీల్లో టీడీపీకే పైచేయిగా ఇచ్చారన్న విమర్శలున్నాయి. ముద్దరబోయిన ఆశలు ఫలించేవా. నూజివీడులో మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు చాలాకాలంగా నామినేటెడ్ పోస్టు ఆశిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌లను కలిశారు. అంతకుముందు దుర్గ గుడి ఛైర్మన్ పదవి వస్తుందని అనుకున్నారు. తీరా అది బాలయ్య కోటాలో రాధాకృష్ణను వరించింది. రాబోయే కాలంలో భర్తీ చేసే నామినేటెడ్ కోటాలోనైనా పదవి దక్కుతుందని భావిస్తున్నారు.



# డా. భీమన్న ఖండ్రే ఆత్మకు శాంతి చేకూరాలి: డిప్యూటీ సీఎం పవన్

**అమరావతి, జనవరి 17:** కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ భీమన్న ఖండ్రమృతి పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. పవన్ ట్వీట్ ఇదే. 'కర్ణాటక రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, మిత్రులు ఈశ్వర్ ఖండ్రే తండ్రి(మాజీ మంత్రి), ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డా. భీమన్న ఖండ్రే మృతికి చింతిస్తున్నాను. వృద్ధాప్య సంబంధిత వ్యాధుల కారణంగా ఆయన తుదిశ్వాస విడిచారని తెలిసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. స్వాతంత్ర్య సమరంలో, హైదరాబాద్ కర్ణాటక విముక్తి, కర్ణాటక సమైక్యత ఉద్యమాల్లో డా. భీమన్న ఖండ్రే కీలక పాత్ర పోషించారు. ఈశ్వర్ ఖండ్రేకు, వారి కుటుంబ సభ్యులకు నా



ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ ట్వీట్ చేశారు. కాగా.. కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భీమన్న ఖండ్రే(102) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత వ్యాధుల కారణంగా గత అర్ధరాత్రి బీదర్ జిల్లా భాల్కి పట్టణంలోని తన నివాసంలో ఖండ్రే తుది శ్వాస విడిచారు. గత కొద్దిరోజులుగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడటంతో పాటు రక్తపోటు సమస్యలతో ఆయన కొన్ని రోజులుగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా.. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రవాణా మంత్రిగా ఖండ్రే పనిచేశారు.

# మాటు వేసి కత్తులతో దాడి తునిలో రెచ్చిపోయిన వైసీపీ నేతలు

**కాకినాడ జిల్లా, జనవరి 17:** జిల్లాలోని తుని ప్రాంతంలో వైసీపీ నేతలు(బరితెగించారు. కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో కనుమ పండుగ రోజు ఘోరం జరిగింది. పుట్టినరోజు వేడుకలకు వెళ్లి తిరిగి వస్తున్న టీడీపీ నేతలపై కొందరు వైసీపీ కార్యకర్తలు విచక్షణా రహితంగా దాడి చేశారు. మాటువేసి మరీ కత్తులు, ఇనుప రాడ్లతో ముగ్గురు వ్యక్తులపై దాడి చేశారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయివైసీపీ నేతల దాడిలో లాలం బంగారయ్య(30) అనే టీడీపీ నేత తీవ్రమైన కత్తిపోట్లతో నేలకొరిగాడు. వెంటనే ఆయన్ను తుని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కొద్ది నిమిషాల్లోనే మృతిచెందాడు. గాయపడిన ఇద్దరు టీడీపీ నేతలు ప్రస్తుతం.. కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో శ్రీరామ్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇదీ జరిగింది. శుక్రవారం రాత్రి ఓ టీడీపీ నేత పుట్టినరోజు వేడుకల నుంచి తిరిగి వస్తుండగా.. సుమారు 20 మంది మంది కలిసి కత్తులు, ఇనుప రాడ్లతో వారిపై దాడి చేశారు. ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది.



ఘటన తర్వాత గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు పరారైనట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. టీడీపీ నేతలపై దాడితో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టీడీపీ నేతలపై దాడి ఘటన జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది. నచ్చజెప్పేందుకు వెళ్లిన పాపానికి. మరోవైపు.. తొండంగి మండలం ఏ. కొత్తపల్లి తూర్పు వీధిలో వైసీపీ శ్రేణులు రెచ్చిపోయారు. గుండాట డబ్బుల పంపకాల్లో వైసీపీలో రెండు వర్గాల మధ్య వివాదం చెలరేగింది. ఘర్షణ తీవ్రస్థాయి చేరడంతో వారికి నచ్చజెప్పేందుకు వెళ్లిన టీడీపీ నేతలపైనే తిరిగి దాడి చేశారు వైసీపీ కార్యకర్తలు. వీరిని ఒక వర్గంగా భావించి బీరు బాటిళ్లు, కర్రలు, రాళ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో టీడీపీకి చెందిన కొంజర్ల గోవిందు, నామాల గోపికి గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సంక్రాంతి ప్రయాణికులకు అలర్ట్ 500 స్పెషల్ సర్వీసులు



**విజయవాడ:** సంక్రాంతి పండక్కి సొంతూర్లకు వచ్చి తిరుగు ప్రయాణం అయ్యే వారికోసం ఆర్టీసీ 500 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించింది. శని, ఆది, సోమ, మంగళవారాల్లో ఈ బస్సులు నడుస్తాయి. ఆదివారం భారీగా బస్సులు నడపాల్సి వస్తుందని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. పండుగ ముందు హైదరాబాద్‌కు పెద్దగా బస్సులు నడపని ఆర్టీసీ అధికారులు తిరుగు ప్రయాణాల సందర్భంగా మాత్రం హైదరాబాద్ రూట్‌పై దృష్టి పెట్టారు. పండుగకు ముందు కేవలం 35 స్పెషల్స్ హైదరాబాద్‌కు నడవగా, పండుగ తర్వాత రోజుకు 85కు తగ్గకుండా నడపాలని నిర్ణయించారు. అదనపు బస్సులు.. హైదరాబాద్ 85 బస్సులు, చెన్నై 10, బెంగళూరు 5 బస్సుల చొప్పున మంగళవారం వరకు నడపాలని భావిస్తున్నారు. అవసరమైతే అదనపు బస్సులు కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. రాజమండ్రి, నరసాపురం, భీమవరం, రాజోలు, అమలాపురం, కాకినాడ, నిడదవోలు తదితర ప్రాంతాల నుంచి పీఎన్బీఎస్‌కు రోజుకు 70 స్పెషల్ బస్సులు నడపాలని నిర్ణయించారు. విజయవాడ నుంచి రాయలసీమ జిల్లాలకు కూడా డిమాండ్‌ను బట్టి స్పెషల్స్ వేస్తారు. విద్యార్థుల కోసం. రాయలసీమ నుంచి వేలాదిమంది విద్యార్థులు విజయవాడ పరిసర ప్రాంతాల్లో చదువుకుంటారు. సెలవులు ఇస్తే ఈ రూట్లో రద్దీ ఉంటుంది. అయితే, ఈ నెల 28న జేఈఈ మెయిన్స్ పరీక్షల నేపథ్యంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు అవుటింగ్ ఇవ్వలేదు. దీంతో పెద్దగా రాకపోకలు లేవు. అయినప్పటికీ ఈ మార్గంలో డిమాండ్‌ను బట్టి స్పెషల్స్ నడపడానికి సిద్ధం చేస్తున్నారు.

# ఏపీఎస్‌ఆర్టీసీకి ప్రతిష్ఠాత్మక అవార్డుపై మంత్రి మండిపల్లి రియాక్షన్

**అమరావతి, జనవరి 17:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్‌ఆర్టీసీ)కు మరో జాతీయ అవార్డు దక్కింది. రాష్ట్రవ్యాప్తంగా బస్టాప్‌లలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ () విజయవంతంగా అమలు చేసినందుకు గానూ ఏపీఎస్‌ఆర్టీకి ప్రతిష్ఠాత్మకమైన గవర్నెన్స్ నౌ -- 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అవార్డ్ వరించింది. ఈ అవార్డు ద్వారా ప్రయాణికుల సౌకర్యార్థం డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించిన ఏపీఎస్‌ఆర్టీసీ కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఈ అవార్డుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందిస్తూ.. ఏపీఎస్‌ఆర్టీసీకి ప్రతిష్ఠాత్మక గవర్నెన్స్ నౌ – 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అవార్డు రావడం గర్వకారణమని అన్నారు. ఈ విజయం ఆర్టీసీ అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది అందరూ ప్రజలకు అంకితభావంతో అందిస్తున్న సేవలకు నిదర్శనమని అభివర్ణించారు. ప్రధాన బస్టాప్‌లలో అమలు చేసిన ఆటోమేటిక్



అనౌన్స్‌మెంట్ సిస్టమ్ ద్వారా ప్రయాణికులకు రియల్– టైమ్, స్పష్టమైన సమాచారం అందుతోందని తెలిపారు. ముందస్తు సమాచారం అందించడం వల్ల సేవల నాణ్యత గణనీయంగా పెరిగిందని మంత్రి తెలిపారు. ఈ అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన ఏపీఎస్‌ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో పాటు సిబ్బందిని మంత్రి అభినందించారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకు ని ఆర్టీసీ ముందడుగులు వేస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులకు మరింత ఆధునిక, సౌకర్యవంతమైన సేవలు అందిస్తామన్నారు. ప్రజా రవాణా రంగంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పండుగల సమయంలో సాధారణ కొనసాగిస్తూ ఏపీఎస్‌ఆర్టీసీని దేశానికి ఆదర్శంగా నిలబెడతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# తిరుమలలో శిలాతోరణం వరకు భక్తుల రద్దీ 20 గంటల్లో సర్వదర్శనం



**తిరుమల :** కష్ట నివారణ గోవిందా.. ఆపద్బాంధవ గోవిందా అంటూ భక్తులు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 నుంచి 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. శుక్రవారం 78,733 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 31,146 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.41 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

# సంక్రాంతి వేడుకల పేరిట జూదం, కోడిపందేల హవా

**ఉయ్యూరు, జనవరి 17 :** ఉయ్యూరు మండల పరిధిలో మూడు రోజుల పాటు కోడిపందేలు పేకాట, కాయ్ రాజా కాయ్‌లు పెద్దఎత్తున జరిగాయి. పెదఓగిరాల సెంటర్ సమీపాన, ఆకునూరు, కాటూరులో భారీగా బరులు ఏర్పాటు చేసి పెద్దఎత్తున కోడి పందేలు వేశారు. పెదఓగిరాల బరిలో పెద్ద టెంట్లు వేసి తెలంగాణా నుంచి వచ్చిన వారు జూదం ఆడేందుకు హైటెక్ ఏర్పాట్లు చేశారు. పొట్టేళ్ల పందేలు, ఎడ్ల పూటీ లాగుడు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కోడి పందేలు తిలకించేందుకు మహిళలు, యువతులు తరలివచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్యాలరీల్లో కూర్చుని సెల్‌ఫోన్లలో వీడియోలు తీసి సందడి చేశారు. లక్షల్లో కోడిపందేలు నిర్వహించి ఎక్కువ పందేలు గెలిచిన వారికి కారు, బుల్లెట్ మోటార్ సైకిళ్లు బహుమతులు



ఇచ్చారు. చేతులు మారిన నోట్లకట్టలుహనుమాన్ జంక్షన్ రూరల్: సంక్రాంతి సంబరాల్లో భాగంగా బాపులపాడు మండల వ్యాప్తంగా తొడగొట్టిన కోడిపందేలు (కత్తులతో జరిగే పందాలు) అత్యంత ఆహ్లాదకరంగా జరిగాయి. బరిలో దిగిన కోడిపుంజులు పౌరుషంతో ప్రత్యర్థి కోడి పడిపోయినా పోరాటం ఆపలేదు. ఎత్తుడు, దింపుడు పందాల జోరులో రూ.500 నోట్లకట్టలు మారాయి. పందెపురాయుళ్లతో పాటు వీక్షకులు కూడా తగ్గేదేలా అంటూ భారీగా పందాలు కట్టారు. తిప్పనగుంట, వేలేరు, సింగన్నగూడెం, బిళ్లనపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన పందెల్లో లక్షల్లో బెట్టింగులు జరిగాయి. వీఐపీలు, సామాన్యుడు అనే తేడా లేకుండా పందెల్లో భారీగా పాల్గొన్నారు. సర్వీసు రోడ్డుపై ట్రాఫిక్ ఉయ్యూరు: విజయవాడ– మచిలీపట్నం జాతీయ రహదారిలో పెదఓగిరాల సెంటర్ సమీపాన కోడి పందేలకు వచ్చిన వారి వాహనాలు నిలపడంతో సర్వీసు రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పెద ఓగిరాల వద్ద సర్వీసు రోడ్డును అనుకుని పొలంలో భారీగా కోడిపందేల బరి ఏర్పాటు చేశారు. పందేలకు వచ్చే వారి వాహనాలు బరివద్ద ఖాళీస్థలంలో నిలిపేందుకు కార్లు, సైకిళ్లకు వందల రూపాయలు పార్కింగ్ ఫీజు వసూలు చేశారు.

# టీమిండియా 5 ఏళ్ల రికార్డు మటాష్ అవుతుందా



భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న వన్డే సిరీస్ ఇప్పుడు క్లైమాక్స్‌కు చేరుకుంది. రేపు (ఆదివారం, జనవరి 18) ఇండోర్‌లోని హెూల్కర్ స్టేడియంలో జరగబోయే మూడో వన్డే ఇరు జట్లకు చావో రేవో లాంటిది. వడోదరలో జరిగిన మొదటి మ్యాచ్‌లో టీమిండియా గెలవగా, రాజ్‌కోట్‌లో జరిగిన రెండో వన్డేలో కివీస్ పుంజుకుని సిరీస్‌ను 1-1తో సమం చేసింది. దీంతో రేపటి మ్యాచ్‌లో గెలిచిన వారే సిరీస్ విజేతలుగా నిలుస్తారు. మరి టీమిండియా తన కోటను కాపాడుకుంటుందా? లేక న్యూజిలాండ్ చరిత్ర సృష్టిస్తుందా? అన్నది ఉత్కంఠగా మారింది.భారత జట్టుకు తన సొంత గడ్డపై తిరుగులేని రికార్డు ఉంది. మార్చి 2019 తర్వాత ఇప్పటివరకు టీమిండియా స్వదేశంలో ఒక్క వన్డే సిరీస్ కూడా ఓడిపోలేదు. అప్పట్లో ఆస్ట్రేలియాపై తలపడినప్పుడు మాత్రమే సిరీస్ కోల్పోయింది. అయితే ఇప్పుడు ఆ ఐదేళ్ల నాటి అజేయ రికార్డుకు ముప్పు పొంచి ఉంది. అటు న్యూజిలాండ్ జట్టుకు కూడా ఇది చారిత్రాత్మక అవకాశం. 1989 నుంచి కివీస్ జట్టు భారత్‌లో పర్యటిస్తున్నప్పటికీ, ఇక్కడ ఒక్క వన్డే సిరీస్ కూడా గెలవలేదు. ఒకవేళ రేపు గెలిస్తే, కివీస్ కెప్టెన్, జట్టు చరిత్ర పుటల్లోకి ఎక్కుతారు.టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఇది అగ్నిపరీక్ష. ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత జట్టు కొన్ని చేదు జ్ఞాపకాలను చవిచూసింది. శ్రీలంకలో వన్డే సిరీస్ ఓడిపోవడం, స్వదేశంలో టెస్టు మ్యాచ్‌ల్లో పరాజయం పాలవ్వడం వంటివి గంభీర్ నాయకత్వంపై విమర్శలకు తావిచ్చాయి. రేపు గనుక సిరీస్ చేజారితే, గంభీర్ ఖాతాలో మరో అవాంఛిత రికార్డు చేరుతుంది. కాబట్టి కోచ్‌గా ఆయన రేపటి మ్యాచ్‌ను చాలా సీరియస్‌గా తీసుకుంటున్నారు.రెండో వన్డేలో భారత్ ఓటమికి ప్రధాన కారణం న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ సెంచరీ మాత్రమే కాదు, మధ్య ఓవర్లలో భారత స్పిన్నర్లను కివీస్ సమర్థవంతంగా ఎదుర్కోవడం. ముఖ్యంగా భారత బ్యాటర్లు కూడా స్పిన్ బౌలింగ్‌లో తడబడుతున్నారు. స్ట్రైక్ రొటేట్ చేయడంలో విఫలమవుతూ అనవసర ఒత్తిడికి గురవుతున్నారు. ఇండోర్ స్టేడియం బౌండరీలు చాలా చిన్నవి. ఇక్కడ బౌలర్లకు సహాయం చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి బ్యాటర్లు రెచ్చిపోవడం ఖాయం. ఇలాంటి పరిస్థితుల్లో స్పిన్నర్ల పాత్రే కీలకం కానుంది.భారత బ్యాటింగ్ లైనప్ చాలా పటిష్టంగా ఉన్నప్పటికీ, ఫీల్డింగ్, బౌలింగ్‌లో చిన్న తప్పులు జరిగినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. కివీస్ జట్టు అటాకింగ్ గేమ్ ఆడుతోంది. ఇరు జట్లూ సమ ఉజ్జీలుగా కనిపిస్తుండటంతో క్రికెట్ అభిమానులకు రేపు పసందైన వినోదం గ్యారెంటీ. భారత ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి ఆడితేనే ఈ సిరీస్ మన సొంతమవుతుంది.చెల్లించుకోక తప్పదు. కివీస్ జట్టు అటాకింగ్ గేమ్ ఆడుతోంది. ఇరు జట్లూ సమ ఉజ్జీలుగా కనిపిస్తుండటంతో క్రికెట్ అభిమానులకు రేపు పసందైన వినోదం గ్యారెంటీ. భారత ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి ఆడితేనే ఈ సిరీస్ మన సొంతమవుతుంది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధర! కొనాలనుకుంటే ఇదే రైట్ టైమ్



గత కొంత కాలంగా దూసుకెళ్తున్న బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల కనిపించింది. శనివారం నాటికి 10 గ్రాముల బంగారంపై రూ.10 తగ్గి.. ప్రస్తుతం రూ.1,43,390లుగా ఉంది. త్వరలోనే పెళ్లిళ్ల సీజన్ రానుండటంతో చాలా మంది బంగారం ధరలపై బాగా ఫోకస్ పెట్టారు. స్వల్పంగా తగ్గినా కూడా కొనేద్దామనే ప్లాన్‌లో ఉన్నారు. అయితే భవిష్యత్తులో ధర పెరుగుతుందా? తగ్గుతుందా? అనే అనిశ్చితి మాత్రం అలాగే కొనసాగుతోంది. మరి ఈ రోజు ఏ నగరంలో ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..చెన్నైలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,432, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,229, అలాగే 18 క్యారెట్ల ధర రూ.11,049లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,339, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,144, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,754ఢిల్లీలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,354, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,159, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,769కోల్‌కతాలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,339, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,144, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,754బెంగళూరులో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,339, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,144, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,754హైదరాబాద్లో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,339, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,144, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,754కేరళలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,339, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,144, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,754పుణేలో 24 క్యారెట్ల ఒక గ్రామ బంగారం ధర రూ.14,339, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,144, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,754వడోదరలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,344, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,149, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,759అహ్మదాబాద్లో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,344, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,149, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,759జైపూర్లో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,354, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,159, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,769లక్నోలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,354, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,159, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,769కోయంబత్తూర్లో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,432, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,229, అలాగే 18 క్యారెట్ల ధర రూ.11,049మధురైలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,432, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,229, అలాగే 18 క్యారెట్ల ధర రూ.11,049విజయవాడలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,339, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,144, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,754

# ఓవర్ యాక్షన్ చేస్తే ఊరుకుంటారా వెక్కిరించబోయి వికెట్ పారేసుకున్న పాక్ క్రికెటర్



: పాకిస్థాన్ క్రికెటర్లకు ఈ మధ్య కాలం అస్సలు కలిసి రావడం లేదు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ నుంచి బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ వరకు ఎక్కడ చూసినా పాక్ ఆటగాళ్లకు అవమానాలే ఎదురవుతు న్నాయి. తాజాగా బంగ్లాదేశ్ లీగ్‌లో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ చేసిన ఓ అత్యుత్సాహం ఇప్పుడు సోషల్ మీడియాలో నవ్వులపాలు చేస్తోంది. బౌలర్‌ను వెక్కిరించబోయి తనే బలికావడమే కాకుండా, ప్రత్యర్థి బౌలర్ చేతిలో ఘోరమైన అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది.బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో రాజ్‌షాహి వారియర్స్ తరపున ఆడుతున్న సాహిబ్జాదా ఫర్హాన్, సిల్హెట్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వింతగా ప్రవర్తించాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో బంగ్లాదేశ్ బౌలర్ రుయెల్ మియా వేసిన బంతిని ఫర్హాన్ డిఫెండ్ చేశాడు. బంతి బౌలర్ దగ్గరకు వెళ్లగానే, ఫర్హాన్ తన చేతిని ముఖం ముందుకు తెచ్చి హాలీవుడ్ రెజ్లర్ జాన్ సీనా స్టైల్లో యు కాంట్ సీ మీ అంటూ బౌలర్‌ను వెక్కిరించాడు. తనేదో తోపు బ్యాటర్ లాగా బౌలర్‌ను కించపరిచేలా ప్రవర్తించడం స్టేడియంలో ఉన్న వారందరినీ ఆశ్చర్యపరిచింది.ఫర్హాన్ చేసిన ఈ వెటకారానికి రుయెల్ మియా సరైన సమాధానం ఇచ్చాడు. మరుసటి బంతికే ఫర్హాన్ భారీ షాట్ కొట్టబోయి షార్ట్ థర్డ్ మ్యాన్ ఫీల్డర్ కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. కేవలం 12 బంతుల్లో 14 పరుగులు చేసిన ఫర్హాన్, తల పట్టుకుని పెవిలియన్ వైపు నడిచాడు. అయితే ఇక్కడ అసలైన ట్విస్ట్ బౌలర్ సెలబ్రేషన్. వికెట్ తీసిన రుయెల్ మియా, దూకుడుగా ప్రవర్తించకుండా టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చహల్ ఫేమస్ స్టైల్లో మైదానంలో పడుకుని వింతగా సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.కేవలం ఫర్హాన్ మాత్రమే కాదు, ఇతర పాక్ స్టార్లు కూడా విదేశీ లీగ్ లలో విమర్శల పాలవుతున్నారు. బిగ్ బాష్ లీగ్‌లో షాహీన్ అఫ్రిదీ ఒకే ఓవర్‌లో రెండు బీమర్లు వేసి బౌలింగ్ నుంచి నిషేధానికి గురయ్యాడు. అటు మహ్మద్ రిజ్వాన్ నెమ్మదిగా ఆడుతున్నాడని కెప్టెన్ అతడిని రిటైర్డ్ అవుట్ చేయగా, బాబర్ ఆజంకు సింగిల్ ఇచ్చేందుకు స్టీవ్ స్మిత్ నిరాకరించడం పెద్ద దుమారం రేపింది. పాక్ ఆటగాళ్ల ప్రవర్తన, వారి ఆటతీరు చూస్తుంటే.. "తినడం, పడుకోవడం, అవమానపడటం.. మళ్ళీ చేయడం" అన్నట్లుగా మారిపోయిందని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.

# ఆర్బీఐ మరో బిగ్ డెసిషన్ బ్యాంక్ కస్టమర్లకు భారీ ఊరట ఇక నుంచి మరింత వేగంగా



ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకుల కస్టమర్లకు ఉపయో గపడేలా ఓ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి బ్యాంకుల కస్టమర్లకు ఏదైనా సమస్య ఉన్నా లేదా ఏదైనా ఫిర్యాదు చేయాలన్నా మరింత సులువు అవుతుంది. ఇప్పటివరకు బ్యాంకులకు సంబంధించి కస్టమర్లు ఏదైనా ఫిర్యాదు చేయాలంటే ఆర్బీఐ అంబుడ్స్‌మెన్‌కు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. అయితే ఇక నుంచి ఆ సమస్య ఉండదు. ఇకపై ప్రతీ బ్యాంకులో అంబుడ్స్‌మెన్ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీని వల్ల బ్యాంకు కస్టమర్లు తమ సమస్యలు, ఫిర్యాదులను అందించవచ్చు. ఇందుకు సంబంధించి ఆర్బీఐ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.ఆర్బీఐ కొత్త మార్గదర్శకాలుదేశంలోని బ్యాంకులు, ఎన్‌ఎఫ్‌బీసీ సంస్థలు, ఇతర ఫైనాన్స్ సంస్థలు తప్పనిసరిగా వినియోగదారుల సమస్యల పరిష్కారం, ఫిర్యాదులకు సొంతగా అంబుడ్స్‌మెన్ ఏర్పాటు చేసుకోవాలి. ప్రతీ బ్యాంక్ ఇంటర్నల్‌గా అంబుడ్స్‌మెన్ సేవలు అందించాలి. కమర్షియల్ బ్యాంకులతో పాటు స్మాల్ ఫైనాన్స్ సంస్థలు, పేమెంట్ బ్యాంక్స్, ఎన్‌ఎఫ్‌బీసీలు, నాన్ బ్యాంక్ ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ యూజర్స్, క్రెడిట్ ఇర్ఫర్మేషన్ కంపెనీలన్నీ ఈ మార్గదర్శకాలు పాటించాలని ఆర్బీఐ సూచించింది. అంబుడ్స్‌మెన్‌లో ఉన్నతస్థాయి అధికారి లేదా పదవీ విరమణ చేసిన అధికారిని నియమించాలి. బ్యాంక్ నిబంధనలు, వినియోగదారులకు ఉండే హక్కుల గురించి అవగాహన కలిగిన వారిని అంబుడ్స్‌మెన్‌లో నియమించాలి. కనీసం వీటిల్లో వారికి ఏడేళ్ల అనుభవం కలిగి ఉండాలని ఆర్బీఐ తన నిబంధనల్లో పేర్కొంది.బ్యాంకుల అంబుడ్స్‌మెన్ అందించే సేవలుఅయితే బ్యాంకుల్లో ఉండే అంబుడ్స్‌మెన్‌లు నేరుగా కస్టమర్ల నుంచి ఫిర్యాదులు స్వీకరించవు. బ్యాంక్ పరిశీలించిన, పాక్షింగా పరిష్కరించబడిన లేదా తిరస్కరించిన ఫిర్యాదులను మాత్రమే స్వీకరిస్తారు. వినియోగదారుల కంప్లైంట్‌ను రిజెక్ట్ చేసేముందు అత్యున్నత స్థాయి అధికారి అంబుడ్స్‌మెన్ పరిశీలిన జరపాల్సి ఉంటుందని ఆర్బీఐ స్పష్టం చేసింది. బ్యాంక్ ఏదైనా సమస్యను రిజెక్ట్ చేసినా లేదా పాక్షింగా పరిష్కరించినా వెంటనే అది బ్యాంకుల్లోని ఇంటర్నల్ అంబుడ్స్‌మెన్‌కు ఫార్వర్డ్ అవుతుంది. ఈ కొత్త మార్గదర్శకాలను బ్యాంకులు అమలు చేస్తున్నాయా.. లేదా అనేది ఆర్బీఐ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉంటుంది.



# అగార్కర్ చేత అబద్ధం చెప్పించారా?

భారత క్రికెట్‌లో ఇప్పుడు ఒక సంచలన చర్చ నడుస్తోంది. టీమిండియాకు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని అందించిన కెప్టెన్ రోహిత్ శర్మను అనూహ్యంగా ఆ పదవి నుంచి తొలగించడం పెను దుమారం రేపుతోంది. సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్ ఈ నిర్ణయాన్ని ప్రకటించినప్పటికీ, దీని వెనుక హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. టీ20 ప్రపంచకప్ గెలిపించి, తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీని కూడా ముద్దాడిన రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తీసేయడం వెనుక పెద్ద కుట్ర ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని యువ రక్తాన్ని ప్రోత్సహించాలనే నెపంతో శుభ్‌మన్ గిల్‌కు పగ్గాలు అప్పగించారు. అయితే, అజిత్ అగార్కర్ లాంటి బలమైన వ్యక్తిత్వం ఉన్న లీడర్ కూడా గౌతమ్ గంభీర్ ఒత్తిడికి లోనయ్యారా? అనే ప్రశ్నను మనోజ్ తివారీ లేవనెత్తారు. "అగార్కర్ తనంతట తానుగా ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకోలేడు, దీని వెనుక కోచ్ ఇన్‌పుట్స్ ఖచ్చితంగా ఉండి ఉంటాయి" అని తివారీ కుండబద్దలు కొట్టారు.రోహిత్ శర్మ వయస్సు 38 ఏళ్లు కావొచ్చు, కానీ అతని ఫిట్‌నెస్, ఫామ్ మాత్రం అద్భుతంగా ఉన్నాయి. మూడు డబుల్ సెంచరీలు బాదిన రికార్డు ఉన్న ఆటగాడిని, నిస్వార్థంగా ఆడే కెప్టెన్‌ను మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. మనోజ్ తివారీ మాట్లాడుతూ.. "రోహిత్ లాంటి దిగ్గజానికి ఇది తీరని అవమానం. వరుసగా రెండు ఐసీసీ ట్రోఫీలు అందించిన కెప్టెన్‌ను తొలగించడానికి ఎలాంటి క్రికెట్ లాజిక్ సరిపోదు. అసలు టీమిండియా ఆడే విధానం చూస్తుంటే నాకు వన్డేలు చూడాలనే ఆసక్తి కూడా పోయింది" అని తన ఆవేదన వ్యక్తం చేశారు.శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించడం భవిష్యత్తుకు మంచిదే కావొచ్చు, కానీ రోహిత్ శర్మ ఇంకా ఆడాలని కోరుకుంటున్నప్పుడు అతడిని బలవంతంగా పక్కన పెట్టడం క్రీడాకారుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రోహిత్ తన బ్యాట్‌తో సమాధానం చెబుతున్నా, మేనేజ్‌మెంట్ మాత్రం వయస్సు కారణాన్ని సాకుగా చూపిస్తోందనే విమర్శలు వస్తున్నాయి. అశ్విన్ వంటి సీనియర్లు కూడా మేనేజ్‌మెంట్ నిర్ణయాలపై అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వస్తుండటం టీమ్ ఇండియాలో అంతర్గత విభేదాలు ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

# సైబర్ నేరాల్లో డబ్బులు పోగొట్టుకునేవారికి నో టెన్షన్




దేశవ్యాప్తంగా రోజురోజుకి సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సైబర్ నేరాలపై దేశంలోని ప్రజలందరూ ఫిర్యాదు చేసేందుకు కేంద్రం సైబర్ క్రైమ్ పోర్టల్‌ను ఎప్పటినుంచో అందుబాటులోకి తెచ్చింది. అలాగే యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. వీటి ద్వారా సైబర్ నేరాలకు సంబంధించి ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో ఈ వ్యవస్థను మరింత పటిష్టం చేసి ప్రజలకు త్వరతగిన సహాయం అందించేందుకు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ సైబర్ నేర నివేదిక పోర్టల్‌లోని సైబర్ ఫైనాన్షియల్ క్రైమ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌కు తాజాగా ఆమోదం తెలిపింది.ప్రజలకు రిలీఫ్ఈ కొత్త స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజల్ వల్ల సైబర్ నేరాల బారిన పడి డబ్బులు నష్టపోయినవారికి ఊరట లభించింది. రూ.50 వేల కంటే తక్కువ మొత్తంతో జరిగిన చిన్నస్థాయి సైబర్ మోసాలకు కోర్టు ఆదేశం లేకుండానే బాధితులకు రీఫండ్ వెంటనే అందించవచ్చు. కోర్టు లేదా రిస్టోరేషన్ ఆర్డర్ లేని సమయంలో బ్యాంకులు విధించిన హెూల్డులను 90 రోజుల్లోగా తొలగించాల్సి ఉంటుంది. దీని వల్ల బాధితులకు వెంటనే నిధులు అందుతాయి. హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ డేటా ప్రకారం.. గత ఆరేళ్లల్లో ప్రజలు రూ.52,976 కోట్లకు పైగా నష్టపోయారు. దీంతో కేంద్రం తీసుకున్న కొత్త ప్రొసీజర్ వల్ల బాధితులకు త్వరతగిన సహాయం అందుతుందని, వారితో విశ్వాసాన్ని పెంపొందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. నిజమైన బ్యాంకు అకౌంట్లపై అనవసర ఫ్రీజ్‌లను తగ్గించడం, నిర్ధారిత మోసాలపై వేగవంతమైన చర్యలకు తాజాగా నిర్ణయాలు దోహదపడుతాయని అంతటున్నారు. అలాగే కొత్త రూల్స్ వల్ల బ్యాంకులు, పేమెంట్ అగ్రిగేటర్లు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు, స్టాక్ ట్రేడింగ్ యాప్‌లతో పాటు మ్యూచువల్ ఫండ్ సంస్థలు సైబర్ నేరాలపై ప్రజలు ఫిర్యాదు నమోదైనప్పుడు అనుసరించాల్సిన పద్ధతి, కాలపరిమితి ప్రక్రియ గురించి స్పష్టత వచ్చిందన్నారు.తెలుగు రాష్ట్రాలకు ప్రయోజనంకేంద్రం తీసుకొచ్చిన ఈ కొత్త రూల్స్ వల్ల తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చూకూరనుంది. తెలుగు రాష్ట్రాల్లో డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఈ-కామర్స్ వినియోగం ఎక్కువగా ఉంది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల్లో డిజిటల్ లావాదేవీలు భారీగా పెరిగాయి. దీంతో సైబర్ మోసాల ఫిర్యాదులు కూడా ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ కొత్త నిర్ణయం త్వరగా సమస్య పరిష్కారం అవ్వడంతో పాటు వేగంగా నిధులు అందుతాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను పరిశ్రమ నిపుణులు స్వాగతిస్తున్నారు. జియోటస్.కామ్ సీఈఓ విక్రమ్ సుబ్బురాజ్ మాట్లాడుతూ.. "ఫైనాన్షియల్ టెక్నాలజీ రంగం మొత్తానికి (ఎక్స్ఛేంజ్‌లు, పేమెంట్ ప్లాట్‌ఫారమ్‌లు, డిజిటల్ ఆసెట్ మధ్యవర్తులు సహా), ఎూలో పేర్కొన్న ఏకరీతి ఫిర్యాదు పరిష్కార, నిధుల పునరుద్ధరణ వ్యవస్థ అనిశ్చితిని తగ్గించి, భాగస్వాముల బాధ్యతలను సమన్వయం చేసి, విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. మధ్యవర్తులు మరియు చట్ట అమలు సంస్థల మధ్య సమన్వయంతో కూడిన ఎస్కలేషన్ నిర్మాణం, నిజమైన ఖాతాలపై అనవసర ఫ్రీజ్‌లను తగ్గించడంతో పాటు, నిర్ధారిత మోసాలపై వేగవంతమైన చర్యలకు దోహదపడుతుంది." అని తెలిపారు.

# ఇద్దరి మధ్య గొడవలు



హీరోగా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత షయకపాత్రలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నటుడు శివ బాలాజీ. ఎన్నో సినిమాల్లో ఆయన నటించి మెప్పించాడు. హీరోగా ఒకటి రెండు సినిమాల్లో నటించనప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోయాడు. అదే సమయంలో అల్లు అర్జున్ హీరోగా వచ్చిన ఆర్య సినిమా శివ బాలాజీకి మంచి విజయంతో పాటు గుర్తింపును తెచ్చిపెట్టింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేశాడు. శంభో శివ శంభో తెచ్చిపెట్టింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేశాడు. శంభో శివ శంభో అనే సినిమాతో ఆకట్టుకున్నాడు. ఇటీవలే కన్నప్ప సినిమాలో నటించి ఆకట్టుకున్నాడు శివ బాలాజీ. శివాజీ సతీమణి మధుమిత కూడా సినీ నటే.. పలు సినిమాల్లో ఆమె నటించింది. తాజాగా ఈ జంట ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.అతనంటే నాకు పిచ్చి.. నా గది నిండా ఆ హీరో ఫొటోలే : ఫోక్ డాన్సర్ నాగ దుర్గఈ ఇంటర్వ్యూలో తమ పెళ్లి గురించి అనేక విషయాలను పంచుకున్నారు. మధుమిత, శివ బాలాజీల ప్రేమ కథలో చాలా ట్విస్ట్ లు ఉన్నాయట. వారి ప్రేమ పెళ్లికి మొదట్లో మధుమిత కుటుంబం నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఇంట్లో ఆమెను గదిలో బంధించి, ఫోన్ తీసేసుకున్నారట. మధుమిత తండ్రి లవ్ మ్యారేజ్ చేసుకున్నప్పటికీ, ఆమె తల్లికి మాత్రం వారి పెళ్లి ఇష్టంలేదట. మధుమిత మూడు రోజుల నిరాహార దీక్ష చేసిన తర్వాత.. మధుమిత తండ్రి జోక్యం చేసు కుని తల్లిని ఒప్పించడంతో వివాహం జరిగిందని మధుమిత తెలిపిం ది.ఆ ముద్దుగుమ్మకు పోటీ లేదు.. స్టార్ హీరోయిన్స్ కూడా ఆవిడనే ఫాలో అయ్యేవారన్న బాలయ్యపెళ్లైన తర్వాత మొదటి ఒకటిన్నర సంవత్సరం వారి బంధం దాదాపు విడిపోయే దశకు చేరుకుందట. అప్పటికే వారికి బాబు కూడా పుట్టాడు. వారిద్దరి మధ్య కొన్ని మనస్పర్థలు వచ్చాయట.. నా గది నిండా ఆ హీరో ఫొటోలే : ఫోక్ డాన్సర్ నాగ దుర్గఈ ఇంటర్వ్యూలో తమ పెళ్లి గురించి అనేక విషయాలను పంచుకున్నారు. మధుమిత, శివ బాలాజీల ప్రేమ కథలో చాలా ట్విస్ట్ లు ఉన్నాయట. వారి ప్రేమ పెళ్లికి మొదట్లో మధుమిత కుటుంబం నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఇంట్లో ఆమెను గదిలో బంధించి, ఫోన్ తీసేసుకున్నారట. మధుమిత తండ్రి లవ్ మ్యారేజ్ చేసుకున్నప్పటికీ, ఆమె తల్లికి మాత్రం వారి పెళ్లి ఇష్టంలేదట. మధుమిత మూడు రోజుల నిరాహార దీక్ష చేసిన తర్వాత.. మధుమిత తండ్రి జోక్యం చేసు కుని తల్లిని ఒప్పించడంతో వివాహం జరిగిందని మధుమిత తెలిపిం ది.ఆ ముద్దుగుమ్మకు పోటీ లేదు.. దారితీ సింది. గొడవలు ఎక్కువకావడంతో ఒక కజిన్ ఇచ్చిన సలహా మేరకు కొన్ని రోజులు విడివిడిగా ఉన్నారట.. చివరిగా ఇగో సమస్యలను పక్కన పెట్టి, నేరుగా మాట్లాడుకోవడం ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకున్నాం.. అని చెప్పుకొచ్చారు.


# చాలా మంది నేను చనిపోయానని అనుకుంటున్నారు



రచయితగా, నటుడిగా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్నారు ఎల్.బి.శ్రీరామ్. ఎన్నో సినిమాల్లో రకరకాల పాత్రలు చేసి ప్రేక్షకులను అలరించారు ఎల్.బి.శ్రీరామ్. తన నటనతో, కామెడీతో ప్రేక్షకులను రంజింప చేశారు. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటున్న ఎల్.బి.శ్రీరామ్ పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించారు. కాగా మొన్నామధ్య ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఎల్.బి.శ్రీరామ్ ఆసక్తికర విషయాలను బయట పెట్టారు. చాలా మంది తనను మర్చిపోతున్నారని.. ఇప్పుడు కనిపించని నటులను చనిపోయారు అని చాలా మంది అనుకుంటున్నారని.. ఎల్.బి.శ్రీరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేకమంది నటులను, ముఖ్యంగా స్రవంతి సినిమాల్లో కనిపించని వారిని, సోషల్ మీడియాలో చనిపోయారనుకొని రిప్ అంటూ తప్పుడు వార్తలు పుట్టిస్తున్నారని ఎల్.బి.శ్రీరామ్ అన్నారు.అతనంటే నాకు పిచ్చి.. నా గది నిండా ఆ హీరో ఫొటోలే : ఫోక్ డాన్సర్ నాగ దుర్గ


నేను ప్రస్తుతం సినిమాల్లో నటించడం లేదు.. నేను బతికే ఉన్నానని ఎవరికి తెలుస్తుంది.? ఎలా తెలుస్తుంది.? నిజంగానే లేదేమోరా.. ఉంటే సినిమాలో వచ్చేవాడు కదా.. అనుకునే అవకాశం ఉంది కదా.? అని అన్నారు ఎల్.బి.శ్రీరామ్. కోట్లమంది ప్రేక్షకులకు చేరువయ్యే సినిమా కంటే, తన తృప్తి కోసం చేస్తున్న షార్ట్ ఫిల్మ్‌లు ఐదు, ఆరు లక్షల మందికి చేరువవుతాయని, ఈ జనరేషన్‌కు తన ఉనికి తెలియాలంటే షార్ట్ ఫిలిమ్స్ చేయాలని అనుకున్నా.. జనాలు కూడా కనిపించని వారి గురించి ఎందుకు పట్టించుకుంటారు..?, లేనివారి గురించి ఎందుకు ఎంక్వైరీ చేయాలి.? అని అనుకుంటారని ఎల్.బి.శ్రీరామ్ అన్నారు. ఈ విషయంలో ఎవరినీ నిందించడం లేదని, తాను ఎవరి మీద ఫిర్యాదు చేయలేనని స్పష్టం చేశారు.ఆ ముద్దుగుమ్మకు పోటీ లేదు.. స్టార్ హీరోయిన్స్ కూడా ఆవిడనే ఫాలో అయ్యేవారన్న బాలయ్యకళాకారుడిగా తాను ఒకే రకమైన పాత్రలకే పరిమితం కావడానికి ఇష్టపడనని శ్రీరామ్ పేర్కొన్నారు. ఒకరైకమైన యాసతో మాట్లాడి నవ్వించా.. కొన్నాళ్ల తర్వాత అవే తరహా పాత్రలు ఎక్కువ వచ్చాయి.. అది తనకు విసుగు తెచ్చిందని ఆయన అన్నారు. డబ్బు సంపాదనకు అవకాశం ఉన్నా, కళాత్మక సంతృప్తి లేకపోతే ఒక క్షణం కూడా అక్కడ ఉండలేనని ఆయన స్పష్టం చేశారు. 'నేను ఆర్టిస్ట్ ని. అన్నీ చేయగలగాలి. ఒక్కదానికే ఫిక్స్ అయిపోకూడదు. బాగుంది.. రూపాయలు వస్తున్నాయి కదా.. హాయిగా ఉంది అనుకోకూడదు. అప్పుడు నేను డబ్బు మనిషినో, ఏదో లెక్కల మనిషినో అవుతాను తప్ప కళాకారుడిని కాను' అని అన్నారు ఎల్.బి.శ్రీరామ్.

# ఈ అందాల భామ వరుస హిట్స్ అందుకుంటున్నా గుర్తింపు మాత్రం దక్కడంలేదు.




హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి మెప్పించింది అందాల ముద్దుగుమ్మ క్రేసా.. ఈ ముద్దుగుమ్మ పూరీజగనాద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇద్దరమ్మాయిలతో అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. తొలి సినిమాలో గ్లామరస్ గా కనిపించి మెప్పించింది. హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి మెప్పించింది అందాల ముద్దుగుమ్మ కేథఅబశ్రీశ్రీరిన్ థ్రెసా.. ఈ ముద్దుగుమ్మ పూరీజగనాద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇద్దరమ్మాయిలతో అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి మెప్పించింది అందాల ముద్దుగుమ్మ కేథఅబశ్రీశ్రీరిన్ థ్రెసా.. ఈ ముద్దుగుమ్మ పూరీజగనాద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇద్దరమ్మాయిలతో అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. తొలి సినిమాలో గ్లామరస్ గా కనిపించి మెప్పించింది. సినిమా డిజాస్టర్ అయినా ఈ ముద్దుగుమ్మకు మంచి మార్కులు పడ్డాయి.. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి మెప్పించింది. కానీ సాలిడ్ సక్సెస్ మాత్రం అందుకోలేకపోయింది ఈ చిన్నది. తొలి సినిమాలో గ్లామరస్ గా కనిపించి మెప్పించింది. సినిమా డిజాస్టర్ అయినా ఈ ముద్దుగుమ్మకు మంచి మార్కులు పడ్డాయి.. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి మెప్పించింది. కానీ సాలిడ్ సక్సెస్ మాత్రం అందుకోలేకపోయింది ఈ చిన్నది. అల్లు అర్జున్ సరైనోడు, రానా నేనే రాజు నేనే మంత్రి, కళ్యాణ్ రామ్ నటించిన బింబిసార , చిరంజీవి రవితేజ నటించిన వాల్తేరు వీరయ్య సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఈ సినిమాలు మంచి విజయాలను అడ్డుకున్నాయి. అల్లు అర్జున్ సరైనోడు, రానా నేనే రాజు నేనే మంత్రి, కళ్యాణ్ రామ్ నటించిన బింబిసార , చిరంజీవి రవితేజ నటించిన వాల్తేరు వీరయ్య సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఈ సినిమాలు మంచి విజయాలను అడ్డుకున్నాయి. మెయిన్ హీరోయిన్ గానే కాదు, సెకండ్ హీరోయిన్ గానూ నటించి ఆకట్టుకుంది ఈ అందాల భామ. వరుసగా హిట్స్ అందుకుంటుంది కానీ మెయిన్ హీరోయిన్ ఆగ అనుకున్నంతగా గుర్తింపు మాత్రం తెచ్చుకోలేకపోతుంది ఈ బ్యూటీ. మెయిన్ హీరోయిన్ గానే కాదు, సెకండ్ హీరోయిన్ గానూ నటించి ఆకట్టుకుంది ఈ అందాల భామ. వరుసగా హిట్స్ అందుకుంటుంది కానీ మెయిన్ హీరోయిన్ ఆగ అనుకున్నంతగా గుర్తింపు మాత్రం తెచ్చుకోలేకపోతుంది ఈ బ్యూటీ. క ఇటీవలే మన శంకర వరప్రసాద్ గారు అనే సినిమాలో నటించింది. ఈ సినిమాలో చిరంజీవి అసిస్టెంట్ గా కనిపించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ బ్యూటీ తన అందాలతో అదరగొడుతుంది.ఇక ఇటీవలే మన శంకర వరప్రసాద్ గారు అనే సినిమాలో నటించింది. ఈ సినిమాలో చిరంజీవి అసిస్టెంట్ గా కనిపించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ బ్యూటీ తన అందాలతో అదరగొడుతుంది.

# 'మన శంకరవరప్రసాద్ గారు' జోరు ఇప్పట్లో తగ్గేలా లేదు




మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ రికార్డు కలెక్షన్లు సాధిస్తోంది. మెగాభిమానులకు నచ్చేలా మాస్ అంశాలతో పాటు ఫ్యామిలీ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉండడంతో సాధారణ ప్రేక్షకులు కూడా ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారు. దీంతో చిరంజీవి సినిమాకు రికార్డు కలెక్షన్లు వస్తున్నాయి. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన మన శంకరవరప్రసాద్ గారు సినిమాకు తొలి రోజే రూ. 84 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయి. ఇక నాలుగు రోజుల్లోనే రూ. 200 కోట్లను దాటేసిన ఈ మూవీ 5 రోజుల కలెక్షన్లకు సంబంధించి నిర్మాతలు అధికారిక ప్రకటన చేశారు. ఇప్పటివరకు ఈ మూవీ మొత్తం రూ. 226 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిందని మేకర్స్ పేర్కొన్నారు. అంతే కాదు రీజినల్ సినిమాల్లో ఇది ఆల్ టైమ్ రికార్డు అంటూ సరికొత్త పోస్టర్ ను విడుదల చేశారు మేకర్స్.ఇక ఓవర్సీస్ లోనూ మన శంకరవరప్రసాద్ కు రికార్డు కలెక్షన్లు వస్తున్నాయి. ఇప్పటికే నార్త్ అమెరికాలో 2.25 మిలియన్ల డాలర్క్ మార్క్ ను అధిగమించినట్లు నిర్మాతలు తెలిపారు. కాగా మన శంకరవరప్రసాద్ గారు సినిమా ఇప్పటికే అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ మార్క్ ఏరియాల్లో అదనపు షోలు వేస్తున్నానమని మేకర్స్ చెబుతున్నారు.రమణ గోగుల గుండు వెనక ఇంతటి కన్నీటి కథ ఉందామన శంకరవరప్రసాద్ గారు 5 రోజుల కలెక్షన్ల పోస్టర్..షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా మన శంకరవరప్రసాద్ గారు సినిమాను నిర్మించారు. చిరంజీవి సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార కథానాయికగా నటించింది. అలాగే విక్టరీ వెంకటేష్ మరో కీలక పాత్రలో మెరిశాడు. క్యాథరీన్ థెరీసా, సచిన్ ఖేడ్కర్, హర్షవర్ధన్, అభినవ్ గోమఠం, శరత్ సక్సేనా తదితరులు వివిధ పాత్రల్లో మెరిశారు. భీమ్స్ స్వరాలు సమకూర్చారు.

# షార్ట్ ఫిలిం కాంటెస్ట్ గెలిస్తే 10కోట్ల సినిమా చేసే ఛాన్స్



మంచు ఫ్యామిలీ హీరో విష్ణు ఇటీవలే కన్నప్ప సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఇక ఇప్పుడు ఆయన నెక్ట్స్ సినిమా కోసం అభిమానులంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. తాజాగా సంక్రాంతి సందర్భంగా అదిరిపోయే న్యూస్ చెప్పారు. హీరోగా సినిమాలు చేస్తూనే నిర్మాతగానూ రాణిస్తున్నారు మంచు విష్ణు. కాగా తాజాగా కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ అదిరిపోయే న్యూస్ చెప్పారు.. కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించే లక్ష్యంతో ఒక పోటీ పెడుతున్నట్లు అనౌన్స్ చేశారు మంచు విష్ణు.. ఈ మేరకు మంచు విష్ణు ఓ షార్ట్ ఫిలిమ్స్ పోటీని అనౌన్స్ చేశారు.

అతనంటే నాకు పిచ్చి.. నా గద నిండా ఆ హీరో ఫొటోలే : ఫోక్ డాన్సర్ నాగ దుర్గఅవా ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం కాంటెస్ట్ -- సీజన్ 1ను పేరుతో ఓ పోటీని ప్రకటించారు మంచు విష్ణు. ఈ మేరకు అవా ఎంటర్‌టైన్‌మెంట్స్ కీలక ప్రకటన చేసింది. ఈ షార్ట్ ఫిలిం పోటీలో పాల్గొనేవారుకనీసం 10 నిమిషాల నిడివి గల షార్ట్ ఫిలిం తెరకెక్కించాలని తెలిపారు.ఆ ముద్దుగుమ్మకు పోటీ లేదు.. స్టార్ హీరోయిన్స్ కూడా ఆవిడనే ఫాలో అయ్యేవారన్న బాలయ్యకథ చెప్పడం, దర్శకత్వం టాలెంట్ ను బట్టి విజేతలను నిర్ణయించనున్నారు. ఈ పోటీలో గెలుపొందిన దర్శకుడుకి పది కోట్ల బడ్జెట్‌తో సినిమా తీసే అవకాశాన్ని నటుడు, నిర్మాత మంచు విష్ణు కల్పించనున్నారు. అర్హులైన దర్శకులను మెయిన్ స్ట్రీమ్ సినిమాల్లోకి తీసుకు రావడమే ఈ పోటీ ప్రధాన లక్ష్యం అని మంచు విష్ణు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను షేర్ చేశారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794